GOLKONDAPATRIKA
Hyderabad (India)

సంపుటి 9 ... సంచిక 287
పేజీలు 4 ... వెల 0-1-0
హైద్రాబాద్ ... బుధవారం
28 — 11 — 1956

తెలంగాణా జాతీయ దినపత్రిక

Estd 1925 Reg H 45.

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎస్. నరోత్తమరెడ్డి ఎం.ఎ.

ప్రకటన

ప్రఖ్యాత బొంబాయి "దస్తూర్" వారు విద్యార్థులకు, కాలేజీ విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, సెంట్రల్ రైల్వే ఉద్యోగులకు దత్వారము మొదలైన నేత్ర రోగముల చికిత్స నిమిత్తమై సులోచనములకు ప్రత్యేక కన్షెషను ఇస్తాము ఇస్తున్నాము.
వలయువారు: ఫోన్ నెంబరు 6126 ద్వారా సంప్రదించండి.
"దస్తూర్" ఆప్టల్ మిల్ రిఫ్రాక్షన్ క్లినిక్
87. డి, సరోజినీదేవిరోడ్, సికింద్రాబాద్-ఏ॥

బుద్ధప్రబోధమా, యుద్ధోన్మాదమా, ఏది గెలుస్తుందో చూడాలి

మార్చినాటికి నాగార్జున సాగర్ ప్రాంతఅభివృద్ధి పనులన్నీ పూర్తి

ఇప్పటివరకూ జరిగినకృషి సమీక్ష:

కంట్రోల్‌బోర్డ్ సమావేశం వివరాలు

హైదరాబాద్, నవంబర్ 27

నాగార్జునసాగర్ ప్రాజెక్టు ప్రధాన నిర్మాణ విభాగం మొత్తం 88.8 కోట్లుఖర్చుతో పూర్తిచేయబడగలదు. ఇందులో డాం నిర్మాణానికి 33.84 కోట్లు, 135మైళ్ళ కుడిప్రక్కకాల్వ 30.9 కోట్లు, 108 మైళ్ళ ఎడమ ప్రక్క కాల్వ 23.4 కోట్లు. ఈ ప్రాజెక్టు పూర్తి కావడానికి 8 సంవత్సరాలు పట్టుతుంది.

నాగార్జునసాగర్ కంట్రోల్‌బోర్డు అడ్మినిస్ట్రేటర్ శ్రీ చక్రవర్తి యీ ఉదయం విలేఖరుల గోష్ఠిలో యీ విషయాలు వెల్లడించారు.

ప్రాజెక్టు క్రింద 21 లక్షల ఎకరాలు సాగవుతాయి. ఆయకట్టు సంపూర్ణంగా అభివృద్ధి కావాలంటే 12 సంవత్సరాలు పట్టగలదు.

ఫీల్డ్ ఇంజినీర్ కార్యాలయం జనవరికి డాం ప్రాంతానికి మార్చబడుతుంది, అప్పటికి అక్కడ స్టాఫ్ క్వార్టర్లు పూర్తవుతాయి.

నిన్న సాయంత్రం కేంద్ర సెక్రటేరియట్‌లో ముఖ్యమంత్రి శ్రీనీలం సంజీవరెడ్డి అధ్యక్షతన నాగార్జునసాగర్ కంట్రోల్‌బోర్డు సమావేశం జరిగింది.

జరిగిన పని

ఇప్పటివరకు అప్రోచ్‌రోడ్‌తనం బంధించి ఇటు పెద్ద బాగునుండి అటు మాచెర్లనుండి డాం ప్రాంతానికి 30 మైళ్ళ రోడ్డునిర్మాణం పూర్తయినట్లు కృష్ణాపై బ్రిడ్జి

కృష్ణానది మీద రోడ్ వంతెన 1957 జూన్‌కు పూర్తిఅవుతుందని మెయిన్ డాంకు పునాదులు త్రవ్వబడుతున్నాయని కాల్వనిర్మాణంలో పనులు త్వరలోనే చేపట్టబడగలవని శ్రీ చక్రవర్తి అన్నారు.

డాం నిర్మాణం రెండు విభాగాలుగా జరుగుతుంది. మొదటి యేడాది 110 లక్షల అంచనాలో 109 లక్షలు ఖర్చు పెట్టబడ్డాయి. రెండో ఏడాది (1956-57)కు 4.93 కోట్లు కేటాయింపబడ్డాయి. ఇందులో నవంబరు 15 వరకు 70 లక్షలు ఖర్చయ్యాయి. 1957-58 సంవత్సరానికి 13.68 కోట్లు కేటాయింపబడ్డాయి.

డాం పూర్తయితే 2750 ఎకరాల మేర మునిగిపోతుంది. ఈ యేడాదిలోగా 600 ఎకరాలు మునిగిపోతాయి, మిగిలినవి 1959 ఏప్రిల్‌లోగా మునుక పోలవుతాయి.

కంట్రోల్ బోర్డు తదుపరి సమావేశం 1957 జనవరి 29న డాం ప్రాంతంలోనే జరుగుతుంది.

నిన్నటి సమావేశానికి హాజరైనవారు: ముఖ్యమంత్రి సంజీవరెడ్డి, ఆర్థికమంత్రి కళాంకటరావు, ఇరిగేషన్‌మంత్రి కె.వి. నరసింగరావు, అడ్మినిస్ట్రేటర్ చక్రవర్తి, నక్సేనా, జాషంలీ, కేంద్ర ప్రభుత్వ ఇరిగేషన్ శాఖ కార్యదర్శి శివశంకర్, కేంద్రార్థికశాఖ జాయింట్ కార్యదర్శి నారాయణస్వామి, కేంద్ర పవర్ బోర్డుడైరెక్టరు డా॥ కె.ఎల్. రావు, కెంట కృష్ణయ్యర్, హర్కీకర్, నరసింహారావు, సి. దామోదరరెడ్డి, వి.కె. రావుగార్లు.

నాగార్జునసాగర్‌కు బియ్యం సప్లయి

సాంఘిక సేవాశాఖమంత్రి శ్రీ డి. సంజీవయ్య నేడు విలేఖరులతో మాట్లాడుతూ నాగార్జునసాగర్ ప్రాంతంలో నరసరావుపేట దుకాణాలద్వారా అమ్మకాన్ని 150 కల్లాల బియ్యం వల్లగొండ జిల్లాకలెక్టరు పంపినట్లు తెలిపారు. అక్కడగల రేటు వర్కర్లు శ్రేయోభివృద్ధికోసం త్వరలో ఒక కార్మిక సంక్షేమాధికారి నియమించబడగలరు. మరో మూడునాలుగు నెలల్లో కార్మికులసంఖ్య 10 వేలకు చేరుకగలదట.

క్యాంపుప్రాంతంలోని నబ్బిడరీరోడ్ ఇదివరకే పూర్తి కావించబడింది. 90 మైళ్ళ లింకురోడ్డు కూడా పూర్తి అయింది, మాచెర్లనుండి డాం ప్రాంతానికి విద్యుచ్ఛక్తి తీగలు వేశారు. కాడేపల్లినుండి విద్యుచ్ఛక్తి సరఫరా లైన్లుకూడా వేశారు. సరఫరా 1957 మార్చినుండి ప్రారంభం కాగలదు.

ఇక ఉద్యోగులకు యిండ్ల నిర్మాణం విషయంలో 350 ఇండ్లు యీ నెలాఖరుకు మరో 600 ఇండ్లు డిసెంబరాఖరుకు పూర్తవుతాయని అడ్మినిస్ట్రేటర్ వివరించారు. డాం నిర్మాణంతోపాటు అక్కడ నాగార్జునసాగర నిర్మాణంకూడా సాగిందదలుస్తున్నారు. 80 పడకలు గల ఆసుపత్రి, హైస్కూలు, వర్క్‌షాప్, కోఆపరేటివ్ స్టోర్సు, 20 గదుల హాస్టలు, పోస్టాఫీసు, పోలీసు స్టేషన్, యిన్నీ కొన్ని 1957 మార్చి నాటికి మరి కొన్ని జూన్ నాటికి పూర్తి కాగలవని ఆయన తెలిపారు. మాచెర్లనుండి మీటర్‌గేజ్ రైలు లైను డాం ప్రాంతానికి పొడిగించే పనిలో 11 మైళ్ళ లైను నిర్మాణం మార్చి నాటికి పూర్తి అవుతుందట.

5 మైళ్ళలోపున మద్యనిషేధం

నాగార్జున సాగర్ డాం నిర్మాణ ప్రాంతానికి చుట్టూ 5 మైళ్ళలోపున మద్యనిషేధం అమలు జరుపబడాలని కంట్రోల్ బోర్డు సూచించింది, ఈ యేడు కంట్రాక్టులు ఇచ్చినేకారు కనుక వచ్చే అక్టోబరు నుండియు సూచన అమలు జరుగుతుంది. ప్రజారోగ్య చట్టాన్ని ఆ ప్రాంతంలో వర్తింప జేయడానికి, మందుల నమ్మయికి కూడా నిశ్చయించ బడింది. ప్రాజెక్టు ప్రాంతంలో పనిపిల్లలకు శిక్షణ ఏర్పాటుకూడా తలపెట్టబడింది. కార్మికుల వినోదానికిగాను పాఠశాలలు కల్పించబడ్డాయి. త్వరలో ఒక హైస్కూలు, మూడు ప్రాథమిక స్కూళ్ళు ఏర్పాటవుతాయని తెలుస్తున్నది. (ఎ.ఎన్-ఎస్-)

ఇండియాలో అమెరికా రాయబారి

త్వరలోనే నియామకం సంభవం

వాషింగ్‌టన్, నవం 27

ఇండియాలో యునైటెడ్ స్టేట్సు రాయబారిగా ఎల్స్‌వర్తు బంకర్‌ను నియమిస్తూ త్వరలో ప్రెసిడెంటు ఐసెన్‌హోవర్ ఒక ప్రకటనను చేయగలరని వేరు అభిజ్ఞవర్గాలు సూచిస్తున్నాయి.

జనవరి మొదటి తేదీన అమెరికన్ రెడ్‌క్రాస్ సంస్థ అధ్యక్షపదవినుండి వైదొలగ గలదు. తొలిని స్థానంలో ఉత్తర అట్లాంటిక్ ఒప్పంద పు రాజ్యాల పూర్వ సైన్యాధ్యక్షుడు జనరల్ అల్‌ఫ్రెడ్ గంథర్ నియమించ బడుతాడు.

ఇజయితీ తప్పిన ప్రతి వ్యక్తి మాలయే

మిర్యాలగూడా హరిజన మహాసభలో మంత్రి శ్రీ సంజీవయ్య అభిభాషణ

మిర్యాలగూడా, నవం 27

దేశంలో హరిజనులు, వెనుకబడిన తరగతులు, కొండజాతులవారల అభివృద్ధికోసం కాంగ్రెస్ ప్రభుత్వం గైకొంటున్న వివిధ చర్యలను ఆంధ్ర ప్రదేశ్ సాంఘిక సేవాశాఖమంత్రి శ్రీ డి. సంజీవయ్య 25వ శేషిన ఆర్య ప్రతినిధి సభాధ్యక్షత్యాన జరిగిన విశాల హరిజన మహాసభను ఇక్కడ ప్రారంభిస్తూ వేర్కొన్నారు. సభకు కార్మికమంత్రి శ్రీ వి. వి. రాజా అధ్యక్షత వహించారు.

"మాలలన్నవారు హరిజనుల్లోనే కాదు ఉన్నారు; అదినమాట తప్పి నిజాయితీ కోల్పోయిన ప్రతివ్యక్తి మాలక్రిందే జమ" అని శ్రీ సంజీవయ్య తమ ప్రసంగంలో అన్నారు. హరిజనుల్లో విద్యార్థులు అభివృద్ధిని సమీక్షిస్తూ మంత్రి సంజీవయ్య 1942 లో మద్రాసు ప్రభుత్వం హరిజన గ్రాడ్యుయేట్లనుండి దరఖాస్తులు కోరితే దక్షిణకూడా వచ్చాయో లేదో, కాని యీనాడు పరిస్థితి చాలా మారింది, హరిజనుల్లో పలువురు గ్రాడ్యుయేట్లున్నారన్నారు. హైద్రాబాదులో భూసంస్కరణల వల్ల హరిజనులకు ఒక స్థాయి చికిత్సపట్టా హక్కులు లభించాయనీ పూర్తిగా సంస్కరణలు అమలుజరిస్తే కలుపురు లాభం పొందగలరనీ ఆయన అన్నారు. ఈ సభలోని తీర్మానాలు అమలుజరిగేట్లు చూసేందుకు ఒక కార్యాచరణ సంఘాన్ని విశ్వాసం చేయవలసిందిగా ఆయన సూచించారు. నిమ్నజాతులు వివిధ సమస్యల పరిష్కారంలో ప్రభుత్వముతో సహకరించాలని శ్రీ సంజీవయ్య విజ్ఞప్తి చేశారు.

మండిక నరేంద్రజీ ప్రసంగిస్తూ ఆర్య ప్రతినిధిసభ అంటరానితనాన్ని రూపుమాపి హిందూ ధర్మాన్ని పునరుద్ధరించడానికి పూనుకున్నదని తెలిపారు. సాంఘిక సేవా శాఖను మొత్తం 'మరమ్మతు' చేసి స్వార్థం కోసం నలుగురు చేరి హరిజనుల పేరుతో పెట్టుకుంటున్న సంస్థలన్నింటినీ విరిపారేయవలసిందని మంత్రి గారాయన కోరారు.

శ్రీ వి.వి.రాజు ప్రసంగం

మంత్రి శ్రీ వి.వి.రాజు తన అధ్యక్షోపన్యాసంలో ప్రజల దృక్పథం మారితేనే తప్ప సాంఘిక చట్టాలేవి గాని విజయవంతం కాజాలవన్నారు. తమ సమస్యలను పరిష్కారానికై అధికారులకు వదలేహరిజనుల తత్వాన్ని ఆయన విమర్శించారు. సమాజం మారుతున్నప్పుడు హరిజనులు కూడా మారాలి. జాతీయ పథకాల నిర్వహణకు కామూ బుజంగలపాలి. తమ హక్కులకుపరిలేని జాగ్యతలనుకూడా హరిజనులు గుర్తించాలి. ఇందు ఇతర వర్గాల సాహాయ్యతకూడా మిక్కుటమై నదేనని శ్రీరాజు అన్నారు.

ప్రతివారు భూమికోసరితే జనాభా పెరుగుతున్న యీరోజుల్లో ఉన్న భూమి ఎంతవిభజించినా చాలదనీ కాబట్టి ప్రజలు ఎక్కువగా మనస్సును పరిశ్రమలవైపు మళ్ళించాలనీ నాగార్జునసాగర్ వంటి ప్రాంతాలకు పోయి పనిచేయడానికి సిద్ధపడాలనీ శ్రీరాజు అన్నారు కూడా.

హరిజనుల్లోఉన్న కపట హరిజన సంస్థలను బయటపెట్టాలని ఆయన కోరారు. మన్య తరగతివారు కూడా తమ పట్టుపట్టాలు గిరిజనులకు కూడుంటే లాభంలేదని ఆయన అన్నారు. పల తత్వాలతో మధ్య తరగతి ఉడికిపోతున్నదనిహరిజనులు మనోవేదన పరిశ్రమలను చేపట్టవలసిందనీ శ్రీ రాజు వేర్కొన్నారు.

నల్గొండజిల్లా పర్యటన

మంత్రులు శ్రీ డి. సంజీవయ్య, వి. వి. రాజాగార్లు నల్గొండ జిల్లాలో పర్యటించిన సందర్భంగా కలుచోట్ల ఘన స్వాగతం యివ్వబడింది. ఇదువరు మంత్రులూ ప్రముఖులు అభినందనలందిన పోలీసు గ్రామం మాదుగులపల్లిని దర్శించారు. ఇక్కడ నుండి విజయగ్రామాల మీదుగా మిర్యాలగూడా చేరారు. భారత సేవక సమాజ కార్యాలయాన్ని చూసి మంత్రులిద్దరూ నాగార్జున సాగరి కెళ్ళారు. అక్కడి కార్మికుల స్థితిగతులను, పౌకర్యాలను పరిశీలించి మంత్రులు 27వ తేదిన హైద్రాబాద చేరారు. (ఎ-ఎన్-ఎస్)

జోనల్ కౌన్సిల్‌లో ఆంధ్ర ప్రదేశ్ ప్రతినిధులు

శ్రీయుతులు సంజీవరెడ్డి, కె.వి. రంగారెడ్డి, కళా వెంకట్రావుగార్ల నియామకం

హైదరాబాదు, నవంబర్ 27

ఆంధ్ర ప్రదేశ్‌నుకాన జోనల్ కౌన్సిల్‌లో సభ్యులుగా ముఖ్యమంత్రి శ్రీనీలం సంజీవరెడ్డి రెవెన్యూమంత్రి శ్రీకొండా వెంకటరంగారెడ్డి ఆర్థిక మంత్రి కళాంకటరావుగారలు నియమింపబడ్డారు.

జోనల్ కౌన్సిల్‌కు ప్రదేశ్ ప్రధాన కార్యదర్శి క్రమాళిక, అభివృద్ధిశాఖ కార్యదర్శులు సలహాదారులుగా నియమితులైనారు. ఇదే కౌన్సిల్‌లో మద్రాస్, కేరళ, మైసూరు రాష్ట్రాల మంత్రులు ఇతర సభ్యులు పైనిష్పత్తిలోనే నియమింపబడగలరని తెలుస్తున్నది.

ఇండోనీషియా ప్రధానిగా హట్టా?

ఉపాధ్యక్షుడుకు డిసెంబర్ 1న రాజీనామా

జకార్తా, నవం 27

ఇండోనీషియా ఉపాధ్యక్షుడు మహ్మద్ హట్టా డిసెంబరు 1న రాజీనామా నిస్తున్నాడు. హట్టా నేడు తన నిర్ణయాన్ని పార్లమెంటు స్పీకర్‌కు తెలియ పరిచాడు.

ఇండోనీషియా, అధ్యక్షుడు అహ్మద్ సోకర్నో అభిప్రాయం ప్రకారం అసంతృప్తి కరంగాఉన్న దేశ రాజకీయాలను చక్కదిద్దేందుకు హట్టా ఇండోనీషియా ప్రధాని పదవి చేపట్టుతాడని అనుకుంటున్నారు.

మోటారు బండ్ల రిజిస్ట్రేషను

హైదరాబాద్, నవంబర్ 27

మోటారు బండ్లను రిజిస్టరుచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ ఉపయోగింపవలసిన అక్షరములుగా కొత్తగా రిజిస్టరగు మోటారు బండ్లకు 'ఎపి'అను అక్షరములను ప్రభుత్వం నిర్ణయించినది. లోగడ హైదరాబాదు, ఆంధ్ర రాష్ట్రాల్లో మోటార్లకు రిజిస్ట్రేషను గుర్తులుగా 'ఎచ్' హెచ్. వై అను అక్షరాలు వాడబడుతూ ఉండేవి.

భీఫ్ సెక్రటరీల సమావేశం

హైదరాబాద్, నవంబర్ 27

రాష్ట్రాల పశుసంవర్ధిక్షాణ సంద ర్భంలో ఆయారాష్ట్రాలకు బఫెలోబీఫ్ ఉద్యోగుల సర్వేను, తదితర వ్యవహారాలను పరిశీలించుటకుగాను అన్ని రాష్ట్ర ప్రభుత్వాల ప్రధాన కార్యదర్శులు న్యూఢిల్లీలో డిసెంబర్ 6, 7 తేదీలలో సమావేశమై సంప్రదిస్తారని తెలుస్తున్నది.

అంతర్జాతీయ పరిస్థితిపై ప్రధాని నెహ్రూ వివరణ

ఐక్, చౌఎన్‌లైలతో ప్రధాన సమస్యలు చర్చించనున్నట్లు వివరణ

న్యూఢిల్లీ, నవంబర్ 27

"ఈనాటి ప్రపంచ పరిస్థితులు చూస్తుంటే నాకేమీ బాగనిపించడంలేదు. మనం ఇక్కడ-భారత దేశంలో-బుద్ధజయంతుత్సవాలు జరుపుతున్నాం. మరోప్రక్క యుద్ధధూమాలు చెలరేగుతున్నాయి. అయితే యీయుద్ధోన్మాదమే గెలుస్తుందో, బుద్ధువిప్రేమబోధనలే విజయం కాంచుతాయో చూడాలి" అని ప్రధానినెహ్రూ నేడన్నారు.

ప్రధాని నెహ్రూ యీరోజ జరిగిన కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ అత్యవసర సమావేశంలో ప్రసంగిస్తూ అంతర్జాతీయ పరిస్థితిని క్లుప్తంగా సమీక్షించారు.

ఆయన తన అమెరికా పర్యటనను గురించి ప్రస్తావించి తాను అమెరికా నుండి సాంకేతిక సహాయం అర్థించడానికి పోవడంలేదనీ ఐసెన్‌హోవర్‌తో అత్యవసరమైన ప్రధానమైన ప్రపంచ సమస్యలను కొన్నింటిని చర్చించేందుకు వెళ్ళుతున్నాననీ అన్నారు.

నెహ్రూ ప్రధాని చౌఎన్‌లై భారత దేశాగమనాన్ని గురించి మాట్లాడుతూ ప్రధాని నెహ్రూ ఆయనతో తాను పశ్చిమాసియా, హంగరీ సమస్యల్ని చర్చిస్తానన్నారు. తాను అమెరికా పర్యటననుండి తిరిగివచ్చిన మీమ్మటకూడా నైనా ప్రధానిని రాజధానిలో కలిసి చర్చలు కొనసాగించగలనని ఆయన పేర్కొన్నారు.

మన దేశానికి వస్తున్న విదేశీ ప్రముఖులను మనం ఆహ్వానించుకొని స్వాగతం చెబుతున్నందుకు ఆయన సంతోషాన్ని వెల్లడించారు. ముఖ్యముగా ఆయన దలైలామా, పంచన్ లామాలను, 'బృహస్పతివంటి' ఉనను యీసందర్భంలో వేర్కొన్నారు.

పాకిస్థాన్ వైదొలగాలి

బక్షీ హెచ్చరిక

శ్రీనగర్, నవం 27

"నలభై లక్షల కాశ్మీరీయులు భారత దేశంలో కాశ్మీర్ లీనీకరణను బలపరిచేవారే. అంతే కాదు, మీ ఇనప హస్తాల కాకిడి తప్పించి వారికి స్వేచ్ఛనిస్తే ఆజాద్ కాశ్మీర్‌లోని 10 లక్షల మంది కూడా మాలో కలుస్తారు. కాబట్టి మీరు కాశ్మీర్ నుండి వైదొలగడం మంచిది" అని కాశ్మీర్ ప్రధాని బక్షీ గులాం మహ్మద్ పాకిస్థాన్‌కు ఒక హెచ్చరిక చేశారు.

యుద్ధ విరమణ రేఖ ప్రాంతంలో ఒక సభలోమాట్లాడుతూ ప్రసంగిస్తూ బక్షీ ఆజాద్ కాశ్మీర్ అంతా నిష్పక్షపాతంగాఉండి అక్కడి ప్రజలకు సరక్షాయంగా ఉండన్నారు.

బక్షీ తన ప్రసంగంలో ఈ జిల్లా నుండి బ్రిటన్, ఫ్రాన్స్, ఇజ్రాయిల్‌లు వైదొలగాలన్న యునోతీర్మానాన్ని అభినందిస్తూ ఇదే సిద్ధాంతం ప్రకారం కాశ్మీర్ వైదొలగాలనీ, ప్రజాభిప్రాయ సేకరణ ద్వారా లీనీకరణ పూర్తి కావాలనీ అన్నారు.

హరిజనుల్లోఉన్న కపట హరిజన సంస్థలను బయటపెట్టాలని ఆయన కోరారు. మన్య తరగతివారు కూడా తమ పట్టుపట్టాలు గిరిజనులకు కూడుంటే లాభంలేదని ఆయన అన్నారు. పల తత్వాలతో మధ్య తరగతి ఉడికిపోతున్నదనిహరిజనులు మనోవేదన పరిశ్రమలను చేపట్టవలసిందనీ శ్రీ రాజు వేర్కొన్నారు.

సభవరకోరితే రైల్వే బోర్డు మరద్దుచేయవచ్చు

లోకసభలో శ్రీ లాల్‌బహద్దర్ ప్రకటన: రాజీనామాఆమోదం ఖాయమే

న్యూఢిల్లీ, నవం 27

రైల్వేలమంత్రి శ్రీలాల్‌బహద్దర్ శాస్త్రి రాజీనామాను ఎంతోమారం ఆలోచించియే తాను అంగీకరించడానికి నిశ్చయించానని ప్రధాని నెహ్రూ నేడు జరిగిన కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో స్పష్టం చేశారు. శ్రీశాస్త్రి రాజీనామాను ఆమోదించరాదని 30 మంది ఎం. పిలు చేసిన యీ సమావేశాన్ని కోరి విజ్ఞాపన చేయించారు.

ప్రధాని నెహ్రూ అప్పుడే కొత్త రైల్వేల మంత్రిగా ఎవరిని నియమించాలా అని ఆలోచనలోపడ్డారనితెలుస్తున్నది. తాను సమర్థుడైన ఒక మంత్రిని కోల్పోతున్నందుకు విచారం పొందుతున్నాను గాని ప్రమాదం తీవ్రతమైనందు కాబట్టి రాజీనామా ఆమోదించక తప్పదని అయినా శ్రీ శాస్త్రి యిది రెండోసారి రాజీనామా యివ్వడమనీ నెహ్రూ తెలిపారు.

లోకసభలో

ఈ వేళ లోకసభలో రైల్వేల మంత్రి శ్రీశాస్త్రి ఒకప్రకటనచేస్తూ సభవారు కోరి నిర్ణయించినట్లయితే రైల్వే బోర్డు రద్దు చేయవచ్చునన్నారు. తానే స్వయంగా ప్రస్తుత రైల్వేల విభాజనంవల్ల అసంతృప్తి కలిగి ఉన్నాననీ యీ వేళ రెండుగంటల పాటు అరియలూర్ రైలుప్రమాదంపై జరిగిన చర్చ సందర్భంగా రైల్వేలను గూర్చి తనఆభరణప్రసంగం చేస్తున్నానని శ్రీ శాస్త్రి వేర్కొన్నారు.

శ్రీ శాస్త్రి తన ప్రసంగంలో రైల్వేబోర్డును అభినందించక తప్పదన్నారు. ప్రజల అనధికారప్రతినిధిని కనుక తాను రాజీనామా నివ్వడం సబబుగాని రైల్వేబోర్డును రద్దు చేయడం క్లిష్టవిషయమంటూ ఆయన రాజీనామావల్ల రైల్వే పరిపాలన తాను పడితే సంతోషిస్తానన్నారు. 1954లో ప్రస్తుత రైల్వే బోర్డు ఏర్పడినప్పటి నుండీ యిది సాధించిన విజయం గణనీయమేనని శ్రీ శాస్త్రి వేర్కొన్నారు.

నాయిదాతీర్మానంపైచర్చ జరుగుతుండిన శ్రీ వల్లభరెడ్డికు జవాబిస్తూ మృతులసంఖ్య నిర్దిష్టమో కాదో చెప్పలేనుగాని యిక్కడ మాత్రం దొరికే శవాలు ఏమీ ఉండవని చెప్పగలనని శ్రీ శాస్త్రి అన్నారు.

విద్యుచ్ఛక్తి కార్మికుల అర్ధదినం సమ్మె

హైదరాబాద్, నవంబర్ 27

విద్యుచ్ఛక్తి శాఖలో అసిస్టెంట్ ఇంజినీర్ అప్పర్ టార్గాన్ అనునతడు ఒక జపాన్సీ మహ్మద్ హుస్సేన్‌అను వకనిని టీ తెమ్మనగా ఆతడు నిరాకరించినందున చప్రాసీని 'గెట్ అవుట్' అంటూ తరిమివేశాడు. దానిపైఆజ్ఞ జారీ అధికారి చొక్కాపట్టుకొని దౌర్జన్యంచేశాడని తెలుస్తున్నది.

ఈసంఘటన ఆధారంగా 600 మంది విద్యుచ్ఛక్తి పనివారు సమ్మె ప్రారంభించారు. సంఘటనపైదర్యాప్తు జరుగగలదని శ్రీ బి.ఎన్. మహదేవసింగ్ విజ్ఞప్తి చేసిన మీమ్మట సమ్మెను మధ్యాహ్నం 2-15 లకువారు పనికి వెళ్లారు.

న్యూయార్క్ ప్రత్తి

న్యూయార్క్,	నవం, 27
ప్రారంభ	34.21
ముగింపు	34.14

అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనం
హైదరాబాద్
1957 జనవరి 1 నుండి ఫిబ్రవరి 10 వరకు
భారతదేశం లోని గొప్ప బహుళార్థసాధక ప్రదర్శనం
స్టాల్స్ బుకింగ్‌కు ఇక కొద్ది రోజులు మాత్రమే గడువు.
వివరాలకు:
ఆలిండియా ఇండస్ట్రియల్ ఎగ్జిబిషన్
ముకరంజాహీ రోడ్, హైదరాబాద్.
ఫోన్: 4553. గ్రామ్స్: ఎగ్జిబిస.

హైదరాబాద్‌కు రాక

కవిరాజ్ పండిట్, దుర్గాదత్తశర్మ వైద్య వాచస్పతి, ప్రసిద్ధ ప్రఖ్యాత నవరత్నకల్ప కనిపెట్టినవారు.
హైదరాబాద్ నందు ప్రతినెల 29వ తేదీ
కాక్‌మహల్ హోటల్ కింగ్‌కోఠిరోడ్డు, ఫోన్: 5591
సంప్రదించు వేళలు:
ఉ॥ 9-30 నుండి మ॥12-30 మరియు సా॥ 4-0 గం॥ నుండి 7-30 గంటలవరకు వారిని కలసి సలహా పొందవచ్చును. కార్యక్రమము తప్పకుండుటకు వీరు విమానములో ప్రయాణము చేసెదరు.
'నవరత్న కల్ప' వాడండి రవలు, రత్నములు, ముత్యములు జగదము, పర్వ, గోమేధికము, నీలము, నీలమణి వగైరా మిశ్రమ విలువగల రాళ్ళు కలిసినవి.
అన్ని విధముల దీర్ఘవ్యాధుల నిర్మూలనమునకు:
ఈ మందును ఉపయోగించండి.
సుస్థిర ఆరోగ్యమును పొందుటకు ఇది ఒక్కటే మందు-
అన్ని కాయంపులఅడ్రసులకు మరియు ఉచిత బిటరేటరుకు వ్రాయండి.
Navaratna Kalpa-Pharmacy
JalandharCity India
Grams: Navaratna,

ఆంధ్రప్రదేశ్ డైరీ 1957
(ఇంగ్లీషుమందు హైదరాబాద్ వారి తెలి)

సభవారు కోరితే రైల్వే బోర్డు మరద్దుచేయవచ్చు

లోకసభలో శ్రీ లాల్‌బహద్దర్ ప్రకటన: రాజీనామాఆమోదం ఖాయమే

న్యూఢిల్లీ, నవం 27

రైల్వేలమంత్రి శ్రీలాల్‌బహద్దర్ శాస్త్రి రాజీనామాను ఎంతోమారం ఆలోచించియే తాను అంగీకరించడానికి నిశ్చయించానని ప్రధాని నెహ్రూ నేడు జరిగిన కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో స్పష్టం చేశారు. శ్రీశాస్త్రి రాజీనామాను ఆమోదించరాదని 30 మంది ఎం. పిలు చేసిన యీ సమావేశాన్ని కోరి విజ్ఞాపన చేయించారు.

ప్రధాని నెహ్రూ అప్పుడే కొత్త రైల్వేల మంత్రిగా ఎవరిని నియమించాలా అని ఆలోచనలోపడ్డారనితెలుస్తున్నది. తాను సమర్థుడైన ఒక మంత్రిని కోల్పోతున్నందుకు విచారం పొందుతున్నాను గాని ప్రమాదం తీవ్రతమైనందు కాబట్టి రాజీనామా ఆమోదించక తప్పదని అయినా శ్రీ శాస్త్రి యిది రెండోసారి రాజీనామా యివ్వడమనీ నెహ్రూ తెలిపారు.

లోకసభలో

ఈ వేళ లోకసభలో రైల్వేల మంత్రి శ్రీశాస్త్రి ఒకప్రకటనచేస్తూ సభవారు కోరి నిర్ణయించినట్లయితే రైల్వే బోర్డు రద్దు చేయవచ్చునన్నారు. తానే స్వయంగా ప్రస్తుత రైల్వేల విభాజనంవల్ల అసంతృప్తి కలిగి ఉన్నాననీ యీ వేళ రెండుగంటల పాటు అరియలూర్ రైలుప్రమాదంపై జరిగిన చర్చ సందర్భంగా రైల్వేలను గూర్చి తనఆభరణప్రసంగం చేస్తున్నానని శ్రీ శాస్త్రి వేర్కొన్నారు.

శ్రీ శాస్త్రి తన ప్రసంగంలో రైల్వేబోర్డును అభినందించక తప్పదన్నారు. ప్రజల అనధికారప్రతినిధిని కనుక తాను రాజీనామా నివ్వడం సబబుగాని రైల్వేబోర్డును రద్దు చేయడం క్లిష్టవిషయమంటూ ఆయన రాజీనామావల్ల రైల్వే పరిపాలన తాను

మేడేపల్లి కవికి సన్మానం

జనాబాయి కావ్యావిష్కరణోత్సవము

హైద్రాబాద్, నవం 26

నేడు తెలంగాణా రచయితల సంఘం వతీన శ్రీ కృష్ణదేవరాయాంధ్రభాషానిలయంలో-విద్వాన్, కవిసంద్ర, శ్రీ మేడిపల్లి లక్ష్మీకాంత కవిగారిచే రచింపబడిన 'భక్త జనాబాయి' నాటకము ఆవిష్కరింపబడెను

సభకు అధ్యక్షులు: శ్రీ కాళోజి నారాయణ రావుగారు, ఆవిష్కర్తలు- శతావధాని శ్రీ యస్. సి. యస్. వేంకటా చార్యులుగారు. ఉపన్యాసకులు: శ్రీ దివాకర్ల వేంకటావధాని శ్రీ దాశరథి, శ్రీ వల్లా దుర్గయ్య, శ్రీ అనుముల రాఘవశర్మ.

అధ్యక్షులు మహా రాష్ట్రి భాషతో పరిచయము కలవారు కాబట్టి "భక్త జనాబాయి"వంటి మహా రాష్ట్రి భక్తుల మహిమలను గురించి ప్రసంగించారు- భక్తుల కథలలో కథా సందర్భాన్ని సమకూర్చుకొనుటకు భగవంతుని దివ్యాకారమునుకూడా తారుమారు చేయటం కనపడుతుంది- జనాబాయితో పాటు పిండి విసరుచుండిన భగవంతునికి స్వేదోద్గమము కలిగినట్లున్నా, పద్యము తీసివేసి పిండి విసరినట్లున్నా అంతర్ధానమయ్యేటట్టున జనాబాయి పద్యమును పైవలె పాటుపైచికొని స్వామి వేంచేసినట్లును కథ. వరూధినికికూడా 'అస్వేదకాయవృత్తి మున్సి నవస్వేద సమృద్ధి' అని అలసాని పెద్దన్న వర్ణించియున్నాడు.

ఆవిష్కర్తలు కవియను పదము పకు నూర్యుడనే అర్థము శ్రోతలు యందు కలదనియు కవి యనగా వర్ణము (రంగు) పులిమి చమత్కరించేవాడనియు వివరించి, అయితే "కవి గానని చో రవిగాన నేర్చునే" అనే పట్టునరవి- కవికంటే భిన్నుడై పోయాడు. రవికూడా ఇంద్రధనుస్సు కాగా బల్లూరు చిత్రీకరించటం అనుభవ సత్యమే.

దాశరథిగారు వేంకటావధానిగారు కవిసంద్రుడు రంగుచేత కాత్రి నదృశులై యుండటం ఎంతయు ఒప్పియున్నదని చమత్కరించారు- ఇటు కూటిచోట కూచి నుంచి తిమ్మకవి అన్నపద్య పాదంన్నత్యు పాదూధం అవుతుంది "పికంగి లాంబుజాక్షీ పతికిన్" పికంగిలా అంటే రాత్రి- అన్నసూక్తంలో కిగస్వి దాక్షీత్ పికంగిలా? రాత్రి రాసీత్ పికంగిలా అని వివరింపబడియుంది- వేంకటావధానిగారు భక్తిరస ప్రబంధములు ప్రజలకు అన్ని తరగతులు, దళితులకు చెందిన వారికిన్ని ఆహ్లాదకరంగా ఉంటవనీ, నాటక కవిత్వము దృశ్య రక్షర సంయోగము లేకుండానే గ్రాహ్యంగా ఉండాలనీ వివరించి ఉదాహరణకు కవి ప్రతిభను సూచించే రెండు మాదు పద్యములు పఠించారు.

దాశరథిగారు నాగరిక దేశములని చెప్పబడే అమెరికావంటి చోట్ల నేడు కవిత్వము నెడల ప్రజలు మందాదరులై యున్నట్లు చెప్పి మన దేశమే నాగరికతాపథమున నమగ్రంగా పాటిస్తున్నదన్నారు.

దుర్గయ్యగారు కవిగారిని గురించి సభాసదులకు విపులముగా పరిచయం చేశారు.

రచయితల సంఘంవారు, పి. రామారావు కవిగారిని ప్రచ్ఛందనదుకూలాదులచే సన్మానించారు. ప్రధాన కార్యదర్శి సి. నారాయణ రెడ్డి ధన్యవాదములతో సభ ముగిసింది. (వ. వి.)

సుముఖ సంవత్సర కార్తిక బహుళ విదియ శనివారము
సూ. 1-38 హస్త. ఉ. 10-59
రా. వ. 6-38 మొ; 8-34 వరకు.
తిథి ద్వాదశి పర్యంతం ఏకాదశి.

తప్పించుకొనవద్దు

కర్మలనుండి తప్పించుకొను ఆలోచనలు పెరుగుచున్న కొలది కర్మభారము అధికమగుచుండును. ఒకడు ధాన్యపు వ్యాపారము చేయవలెననిన మరియొకడు భూమిని దున్ని సేద్యము చేయవలదా? అప్పుడు సేద్యమువలన కలుగు హింసలో బేరగాడు మాత్రము భాగస్వామికాడా? ప్రత్తిని పండించుటలో దోషమున్నదని ఆ పనినే వదలుట అవివేకము.

—వినోబా

గోలకొండ పత్రిక

ఫోన్ నెం. 3286

1956 నవంబర్ 28

బుధవారము

చిరుతపులి

చిరుతపులి భారత దేశానికి ప్రత్యేకమై, పులి జాతికి చెందిన జంతువు. ఇది "ది ఇండియన్ చీటా" అని విదేశాలలో ప్రసిద్ధిపొందినది. మన దేశములో చిరుత పులిని గూర్చి తెలియనివారు లేరని చెప్పవచ్చును. కాని యిటీవల యీ చిరుతపులులు మన దేశమున అంతర్ధానమగుచున్నవనియు, అవి మిక్కిలి తక్కువగా కనపడుచున్నవనియు తెలియుచున్నది.

ఇటీవల లోకసభలో ప్రశ్నోత్తరాల సందర్భమున ఒకానొక ప్రశ్నకు యిచ్చిన సమాధానములో ప్రస్తుతము మన దేశమునందలి అడవులలో చిరుత పులులు లేనేలేవనియు, యెక్కడనో ఒకచోట ఒక చిరుతపులి మాత్రమే కనుపించినదనియు తెలియజేయబడినది. ఇది ఆలోచించదగిన సంగతి. ఈ విధముగా చిరుతపులి జాతి మన దేశమున అంతరించిపోవుట కోరదగిన పరిణామము కాదు.

ఒక చిరుతపులి జాతిని గూర్చి మాత్రమే మనకు వివరాలు తెలియజేయబడినవి. ఇంకను యీ విధముగా మన దేశమునుండి అంతరించి పోవుచున్న పశుపక్ష్యాదులు యేమేమికలవో విచారించుట అవసరము. ప్రభుత్వ పక్షాన కొన్ని వారాల క్రింద అడవి జంతువుల వారము దేశమందంతటను జరుపబడియుండెను. అడవి జంతువుల యొక్క రక్షణ యీ వారము జరుపుటలోని ప్రధానోద్దేశము. అనగా ప్రభుత్వము మన దేశంలోని అడవి జంతువుల రక్షణ మరియు వ్యాప్తి నిగూర్చి శ్రద్ధ దీసికొనుట ప్రారంభించిన దన్న మాట. ఇది ముదావహమైన సంగతి.

మన దేశంలో రకరకాల పశు పక్ష్యాదులు అడవులలో నివసించుచున్నవి. ఇవి అంతరించకుండునట్లు మనము చూడవలసి యున్నది. ఈ విషయమై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగిన శ్రద్ధ తీసికొని, సత్ఫలితాలను సాధించగలవని ఆశించుచున్నాము.

హైద్రాబాదు నగర అభివృద్ధి

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వోద్యోగుల వసతుల కొరకు గృహాలు నిర్మించు అవకాశాలుగల స్థలాలను ప్రభుత్వోద్యోగులు పరిశీలించుచున్నట్లు తెలియుచున్నది. ఈ విషయమై నగరములో వారు పర్యటించుచున్నట్లు కూడ తెలియుచున్నది. తక్కువ ఖర్చులో సాధ్యమైనంత యెక్కువ అభివృద్ధి అవకాశాలు పెదకుట జరుగుచున్నదని తెలియుచున్నది. కొన్నిప్రాంతాలలో నూతన గృహ నిర్మాణము ప్రారంభము కాగలదని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగారు ఒక ప్రకటన గావించినారు.

లింగంపల్లిలోని ముప్పది ఎకరాల స్థలము కలదనియు, అందులో నాలుగు వందల కుటుంబాలకు వసతి అవకాశాలు కలవనియు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగారు ప్రకటించినారు. మొత్తము మీద హైద్రాబాదు నగరమున వసతి సౌకర్యాలు కష్టసాధ్యమైనవి కావు. కొంచెము పరిశీలించి, సరియైన ప్రయత్నము గావించినచో యీ సమస్య సులభముగా పరిష్కారము కాగలదు. మూసీనదికి ఆవలి ఒడ్డున గల నగరము చాల పెద్దది. ఆ ప్రాంతమున పెద్ద పెద్ద భవనాలు యెన్నియో కలవు. సరిగా కాపాడనందువలన ఆ భవనాలు కొంత శిథిలమైపోవుచున్నవికూడ. కొంత ప్రయత్నముగావించి, ఆ భవనాల యజమానులతో సంప్రదించినచో కొన్ని నూర్లకుటుంబాలకు మంచి నివాసములు లభించు అవకాశాలు కలవు. కొద్దిరిపేర్లతో ఆ భవనాలు అనేక కుటుంబాలకు నివాసయోగ్యములు కాగలవు. ఈ విషయమై ప్రధాన కార్యదర్శిగారు, తత్సంబంధీకులైన అధికారులు, నగర మ్యునిసిపల్ కార్పొరేషన్ వారు కొంత శ్రద్ధ తీసికొని ప్రయత్నము గావించినచో ఆ ప్రాంతాలు చక్కగా అభివృద్ధి చేయబడి, వసతి లోటు అను సమస్యా పరిష్కారము సులభముగా కాగలదు.

ఇండో- సోవియట్ ఒప్పందం

నూనె నిపుణుల కొరకై

కొత్తఢిల్లీ, నవం 27

26 గురు సోవియటు నూనె నిపుణుల సేవలను లభించజేసుకొనేందుకై రష్యా భారత ప్రభుత్వాల మధ్య నిన్న ఒక ఒప్పందం చేసుకొనబడింది- సోవియట్ నిపుణులు డిశంబర్ మధ్యలో ఇక్కడికి వస్తారు కూర్పుతం జాబులో నూనెరిశోధనల కొనసాగించుటలో భారతీయ నిపుణులకు వీరు తోడ్పడగలరు. వీరికై రు-14 లక్షలు ఖర్చు కాగలదని అంచనా వేయబడింది.

బౌద్ధమతంపై విద్వద్గోష్ఠి

ప్రధాని నెహ్రూచే ప్రారంభోత్సవం

న్యూఢిల్లీ, నవం 27

కళలకు సాహిత్యానికి తత్వశాస్త్రానికి బౌద్ధమతం చేసిన సేవపై ఇక్కడ నాలుగురోజులవిద్వద్గోష్ఠికి భారత ప్రధాని నెహ్రూ నిన్న ప్రారంభోత్సవంచేశారు. ఈ విద్వద్గోష్ఠిలో విదేశాలకు చెందిన డెబ్బది మంది బౌద్ధపండితులు, భారతదేశపండితులు మేనుమంది పండితులు ఇందు పాల్గొంటున్నారు.

అనలుకు ఈవిద్వత్గోష్ఠిని భారత ఉపాధ్యక్షులు డాక్టర్ ఎస్. రాధాకృష్ణన్ ప్రారంభించవలసి ఉండగా వారి నతీమణి మద్రాస్‌లో కాలధర్మం చెందినందున వీలు కాలేదు. వారిస్థానే ప్రధాని నెహ్రూ ప్రారంభోత్సవం చేశారు. యునెస్కోమహా సభ హాలులోనే ఈ విద్వత్ గోష్ఠి జరుగుచున్నది. ఈ హాలుగు రోజులు యునెస్కో సభలు జరుగనేరవు. ఈ గోష్ఠిలో పాల్గొనువారి కాపాయ వస్త్రాలు ఒక ప్రత్యేకతను కనబరుస్తున్నాయి. భారత ప్రభుత్వపు బుద్ధజయంత్యుత్సవ కార్యనిర్వాహక కమిటీ యునెస్కో సహాయ సహకారాలతో ఈ విద్వత్‌గోష్ఠిని ఏర్పాటు చేసినది.

ప్రధాని నెహ్రూ విద్వత్ గోష్ఠిని ప్రారంభిస్తూ ఇందు పాల్గొంటున్న విద్వత్పరేణ్యులు పండితులు అరిచేతర్పులు ఎక్కువకాలాన్ని ఒకచోట గలవని, ఢిల్లీలోను ప్రపంచంలో ఇతర ప్రాంతాలనేకాక విద్వత్ గోష్ఠులు ఈ వరకు జరిగినప్పటికి ఇప్పుడూ జరుగుతున్నప్పటికి దీనికిగలవిశేషం అధికమని అన్నారు. బుద్ధుడు 25వందల ఏండ్ల క్రింద ఇచ్చిన సందేశం నేటికి ప్రపంచానికి శాంతి పెట్టేదిగా ఉపయుక్తమైనదిగాఉన్నదనివివరించారు.

ఈ గోష్ఠిని డాక్టర్ రాధాకృష్ణన్ ప్రారంభించవలసి ఉండెను, కాని వారి నతీమణి కాలధర్మం చెందుట వల్ల ఢిల్లీనుండి బయటికి వారు రాళ్ళవలసి వచ్చినదని తెలిపారు.

సోషలిస్టుపార్టీకి నాలుగు అంశాల కార్యక్రమం

పార్టీ బలాన్ని, ప్రాబల్యాన్ని హెచ్చించుటకు

బిమ్లికుంట, నవం 26

సోషలిస్టు పార్టీ చైర్మెన్ డాక్టర్ రామమనోహర్ లోహియా పార్టీశక్తిని ప్రాబల్యాన్ని హెచ్చించుటకై నాలుగు అంశాల కార్యక్రమాన్ని అనుబంధపరచ వలసినదిగా పార్టీ సభ్యుల కోరారు-

డాక్టర్ లోహియా సూచించిన నాలుగుఅంశాలు ఇవి:- 1 సభ్యత్వాన్ని అధికం చేయుట, అన్ని స్థాయిలలో గ్రామ కమిటీల వరకు పార్టీ శాఖల విస్తరణట 2- ధైర్యంగా వ్యక్తిగత సత్యాగ్రహాలజరిపి స్థానిక స్థాయిలో కొద్దిపాటి అన్యాయాల నూడా ఎదుర్కుట- 3. ఆహార ధాన్యాల ధరలు మున్నగు పెద్ద విషయాలపై సమష్టి సత్యాగ్రహాల జరపుట- 4- అన్ని కమిటీలు స్థానిక విషయాల నుండి దేశీయ, అంతర్జాతీయ సమస్యలపై చర్చల జరపుట-

బర్మా-చైనా సరిహద్దు విభేదాలు

సమన్వయ పరచ బడగలవని చౌ ఎన్ లై

నాంపెన్, నవం 27

కాంబోడియాలో పర్యటిస్తున్న కమ్యూనిస్టు చైనా ప్రధాని చౌ ఎన్ లై కమ్యూనిస్టు చైనా మరియు బర్మా మధ్యగల ప్రస్తుతవిభేదాలు సరిహద్దులోగల భారతాంశాలను గూర్చి సమీపభవిష్యత్తులో బర్మాకు వెళ్ళినప్పుడు ఈవిభేదాల సరిచేయడానికి కృషిజరగగలదని బర్మా సరిహద్దు ప్రాంతం నుండి చైనా సైన్యాలు ఉపసంహరింపబడగలవని వివరించారు.

ఇక్కడ కాంబోడియా మధ్యస్థ కేంద్రాన్ని సందర్శించినప్పుడు చైనాప్రధాని ఈ విషయమై వక్తపరించారు-

పాక్-అఫ్గాన్ నాయకుల భిన్న దృక్పథాలు

అఫ్గాన్ ప్రధాని గౌరవార్థం ఇచ్చిన విందులో వెల్లడి

కరాచి, నవంబర్ 27

అఫ్గాన్ ప్రధానిమరియుపాకిస్థాన్ నాయకులతోలిసంభాషణలు ప్రపంచ సమస్యలపై ఈ రాజ్యాలు భిన్న దృక్పథాలను కలిగి ఉన్నాయనే స్పష్టం చేస్తున్నాయి. అందువల్ల ఈ సంప్రదింపులలో గొప్ప ఫలితాలను పరిశీలించుటకు వీలులేదని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి.

అఫ్గాన్ ప్రధాని సర్దార్ దావూద్ ఖాన్ గౌరవార్థం పాక్ ప్రభుత్వం ఇచ్చిన విందులో ఉభయదేశాల భిన్న దృక్పథాల అఫ్గాన్ ప్రధాని స్పష్టం చేశారు. సమకూర్చిన ఉభయ దేశీయులు మత రక్త సంబంధాల కలిగియున్నారని పూర్వ చరిత్రను ప్రస్తావించగా అఫ్గాన్ ప్రధాని ఆఫ్రికా-ఆసియా రాజ్యాల సంఘటితంగాఉండాలని ఆసియాలో వలసతత్వ చిహ్నాలను నిర్మూలించాలని సూచించారు. ముస్లిం దేశాలు పరస్పరం సన్నిహితత్వాన్ని కలిగి సహకరించుకొనాలని పరోక్షంగా బగ్దాద్ ఒప్పందాన్ని ప్రస్తావించగా అఫ్గాన్ ప్రధాని తమ దేశం తటస్థ విధానాన్నే అనుసరించగలదని స్వతంత్రంగా వ్యవహరించగలదనిఅన్నారు.

సర్దార్ దావూదుఖాన్ గూడా ప్రత్యక్షంగా కాక పరోక్షంగా పాకిస్థాన్‌లోని ఫక్తూన్ ప్రజల స్థితిగతుల పేర్కొన్నారు. ఉభయ దేశాల రాజకీయ విభేదాలు వీరి కష్టాలను హెచ్చింతరాదని కోరినారు-

సిలోన్‌లో భారత హైకమీషనర్

కొత్త ఢిల్లీ, నవంబర్ 27

యునైటెడ్ కింగ్‌డమ్‌లో ప్రస్తుతం భారతదేశపు డిప్యూటీ హైకమీషనర్‌గా ఉన్న శ్రీ యీదె జార్జిడిసిల్వా సంతోషియా సిలోన్‌లో భారత హైకమీషనర్‌గా నియమింపబడినారు-

వచ్చే మార్చి మధ్యలో వీరు తమ నూతన పదవిని స్వీకరింపగలరు.

కేన్సర్ ఆస్పత్రికి రు. 25 వేల విరాళం

హైద్రాబాదు, నవంబర్ 27

నెల్లూరు వాస్తవ్యులు రెబల్ల లక్ష్మీనరసా రెడ్డిగారు రేడియం ఇన్‌స్టిట్యూట్ మరియు కేన్సర్ ఆస్పత్రికై రు. 25 వేల విరాళాన్ని ఇచ్చినారు.

ముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డి గారికి ఒక లేఖను వ్రాస్తూ శ్రీ ఆర్. ఎల్- నరసా రెడ్డిగారు తమ సతీమణి పేర ఈ ఆస్పత్రిలో ఒక వార్డును నిర్మించవలసినదిగా కోరినారు.

బారిస్టర్ శ్రీకిషన్‌చే మరోరిట్ పిటీషన్

హైద్రాబాద్, నవంబర్ 27

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి మరియు జస్టిస్ పి. జె. రెడ్డి రాష్ట్రాల పునర్నిర్మాణ చట్టం సక్రమత్వాన్ని ప్రశ్నిస్తూ హైద్రాబాదు రాష్ట్రవిభజన రాజ్యాంగ విరుద్ధమని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా క్రొత్తగా బారిస్టర్ శ్రీకిషన్ పెట్టుకొన్న రిట్ పిటీషనును విచారించుటకు అంగీకరించారు- వీరు ఇంతకు క్రితం పెట్టుకొన్న రిట్ దరఖాస్తు హైద్రాబాదు రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉండటంవల్ల ప్రస్తుతం ఆ ప్రభుత్వంగానీ, అప్పటి మంత్రి వర్గంగాని అస్తిత్వంలో లేని కారణాన అది చెల్లనేరదని ఈ నెల తొలిభాగంలో హైకోర్టు నిరాకరించి ఉండెను.

లేఖావళి

సూర్యాపేట మున్సిపాలిటీ అన్యాయ,

సూర్యాపేట మున్సిపల్ ఎన్నికలు జరిగి దాదాపు నాలుగు సంవత్సరాలు అయినవి. కాంగ్రెసు ప్రజాభ్యుదయంకోసం పని చెయ్యలేదు అన్న సిద్ధాంతంపై కాంగ్రెసుకు వ్యతిరేకంగా పౌర సంఘాన్ని విస్తరించారు. పౌర సంఘాన్ని అత్యధిక మెజారిటీతో గెలిపించారు. పరిపాలన పౌరసంఘానికి ఒక్క సభ్యుడు తప్ప తక్కినవారు పౌర సంఘ సభ్యులే. వైస్‌చైర్మెన్ కమ్యూనిస్టుపార్టీ పట్టణ కార్యదర్శి చైర్మెన్ గారు యీ మధ్యనే కాంగ్రెసులో చేరారు.

మున్సిపాలిటీకి ఆదాయ లోటు లేనప్పటికి యీ మధ్య కాలంలో ఒక్క పనికూడ ప్రజా సౌకర్య విషయమై పూర్తిగా చేసినట్లులేదు- కారు రోడ్లు వేస్తామన్నారు కాని యింత వరకు ప్రారంభించలేదు. ఎలక్ట్రిక్ స్కీములనుంచి నీటి సరఫరా స్కీము కాగితాలపైనే యుండి, గ్రంథాలయానికి స్వంత భవనము కట్టించేందుకు ఏమంత శ్రద్ధ చూపటంలేదు. హాస్పిటల్‌ను విస్తృతపరచవలసి యుండెను- కాని ప్రయత్నాలేమియు లేదు- మురుగునీరు పారాసారి పోరి బయటకు తంపేందుకు చేసే కృషి ఎంత జరగాలో జరగలేదు- దీర్ఘకాల మయినప్పటికి మురుగు కాలువలైన పూర్తిగా కట్టబడలేదు-

బజారులలో నీరునిలచి దుర్గంధపు కంపువాసన వెదజల్లుతున్నా తమ పేమి జర్గనట్లు ఊరుకుంటున్నారు. కొన్నిచోట్ల మురుగునీరునిలచి మున్సిపాలిటీవారి అవకతవకలవల్ల గోడలు కూలిపోతున్నాయి.

ప్రకాశ్ థియేటర్ ప్రక్కన ఉన్న పనమూతనకయ్య యింజినియట గోడ రాయి ఇటుకగోడ పూర్తిగా పడిపోయినది. ఇంకా ఇట్టి సంఘటనలు ఎన్నైనా చూపవచ్చు. మున్సిపాలిటీ సక్రమంగా తన విధులను నిర్వహించేటట్లునమ్మదయులనుప్రజలుచూడాలి.

మున్సిపాలిటీకాన్సిలర్లు, చైర్మన్లు, వైస్‌చైర్మన్లు ఈవిషయములందుశ్రద్ధ వహించి ప్రజాభిప్రాయాన్ని గ్రహించాలి.

ఇట్లు

సూర్యాపేట 27-11-1956 | అరుణ ప్రకాశ్

7 మైళ్ళ రోడ్డు నిర్మాణము

హైద్రాబాదు, నవంబర్ 27

హైద్రాబాదు మూసీకాలువకానదర్ గుల్ గ్రామమునుండి హైద్రాబాదు నగరము వరకును 7 మైళ్ళ దూరము జాతీయాభివృద్ధి ప్రణాళిక మరియు ప్రజల సహకారమున రోడ్డు వేయబడుచున్నది. ఇప్పటికి 2 మైళ్ళ పొడవు గల రోడ్డు తయారైనది. ఈ సందర్భంలో 25 వ తేదీన జిల్లా కలెక్టరుగారి అధ్యక్షతన ఆ పని జరుగు ప్రదేశములో బహిరంగ సభ జరిగినది. జిల్లా కలెక్టరుగారు, శ్రీ తహసీల్దారుగారు, డిప్యూటీ కలెక్టర్ గారు, వి- డి. ఓ. మొదలగు అభివృద్ధి శాఖకు చెందిన ప్రముఖుల సభకు విచ్చేసిరి. గ్రామ ప్రజలు సుమారు 500 మంది రోడ్డు కార్యక్రమములో పాల్గొనినారు.

ప్రజల సహకారముతోను, అభివృద్ధి శాఖవారి సహాయముతోను శ్రీ జి. వెంకటరెడ్డిగారు పని పూర్తి చేయించుటకు నిశ్చయించబడినది. గ్రామ ప్రముఖులగు శ్రీ మర్రి వెంటారెడ్డి, శ్రీ జి. శ్రీనివాస రెడ్డి మొదలగు వారును గ్రామ సేవక్ శ్రీ నారాయణ్ గారును శ్రద్ధతో కార్యక్రమమును జరిపించుచున్నారు.

తెలంగాణా ప్రాంతీయ కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష పదవి

పోటీ అనివార్యమా?

విజయవాడ, నవం 27

ఆంధ్రరాష్ట్ర శాసనసభ మాజీ సభాపతి, శ్రీ రొక్కం లక్ష్మీనరసింహంగారినే ఆంధ్రప్రదేశ్ శాసన సభాపతిగా డిసెంబర్ 2వ తేదీన ఎన్నుకోబడవలయునని ఇక్కడకొందరు కాంగ్రెస్ శాసనసభ్యులు సమావేశమై ఏకగ్రీవంగా తీర్మానించారు.

ఆంధ్ర-తెలంగాణా ప్రదేశ్ కమిటీల విలీనానంతరం ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిని ఎన్నికల సందర్భంలో పోటీకై మరొక వ్యక్తిని ప్రతిపాదించవలయునని తీర్మానించబడింది- డిసెంబర్ 20వ తేదీన హైద్రాబాదు గాంధీభవనంలో సమావేశమగు తెలంగాణా కార్యనిర్వాహకవర్గ సమావేశంలో నూతన తెలంగాణా కాంగ్రెస్‌కమిటీ అధ్యక్షుడిని ఎన్నిక జరగాలనికూడ పై సమావేశంలో నిర్ణయించబడింది- ఇక్కడ సమావేశమైన కాంగ్రెస్ పార్టీ ప్రముఖులలో శ్రీయుతులు బి-గోపాలరెడ్డి, ఎన్- జి- రంగా, గాడు లచ్చన్న, కందుల ఓబుల్ రెడ్డి కల్లూరి చంద్రమౌళి, వెలగపూడి రామకృష్ణ, కాశాని వెంకటరత్నం, వేముల కూర్మయ్య, తీర్లబుమ్మయ్య, ఎన్-ఆర్-వై- శివరామ ప్రసాద్, డా॥ చెన్నారెడ్డి, పరకాలం గోపాల రెడ్డిగారలు పాల్గొన్నారు.

బాలుని దుర్మరణం

హైద్రాబాద్, నవం 27

నిన్న సాయంత్రం నారాయణ గూడాపద్ద రోడ్డు దాటుతున్న ఒక పిల్లవాడు మోటార్ లారీ క్రిందబడి మరణించాడు- పోలీసువారు ఈసంఘటనను గూర్చి దర్యాప్తు చేస్తున్నారు.

నేడే చైనా ప్రధాని రాక

భారతదేశంలో పన్నెండురోజుల పర్యటన

న్యూఢిల్లీ, నవం 27

చైనా ప్రధానమంత్రి చౌ ఎన్ లై నవంబరు 28వ తేదీన ఢిల్లీవస్తారు- ఆయన ఇండియాలో 12రోజులపాటు పర్యటన చేస్తారు- ప్రధానమంత్రి శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ, రాష్ట్రపతి మిలిటరీ కార్యదర్శి, మంత్రివర్గ సభ్యులు విమానాశ్రయంలో ఆయనకు స్వాగత మిస్తారు- విమానాశ్రయంనుండి రాష్ట్రపతి భవనానికి సలాంభవంగా ఆయన తరలి వెళ్లారు- ఆరోజు సాయంత్రం ప్రధానమంత్రిని ఆయన సందర్శిస్తారు.

మరుసటి రోజు చైనా ప్రధానమంత్రి రాష్ట్రపతిని సందర్శిస్తారు. నేషనల్ ఫిజికల్ లేబరేటరీని చూస్తారు- పార్లమెంటు సభ్యుల ఇష్టాగోష్ఠి సమావేశంలో ప్రసంగిస్తారు- ఆరోజు రాత్రి ఆయన గౌరవార్థం ప్రధానమంత్రి విందువిర్చాటు చేస్తారు- రామలీలా మైదానంలో నవంబరు 30వ తేదీన చౌ ఎన్ లై గౌరవార్థం పౌరసన్మానం విర్చాటు చేయబడుతుంది.

చైనా ప్రధానమంత్రి డిసెంబరు 1వతేదీనపూనాకు బయలుదేరి బెర్కాయాఖాదక్ వద్దనాలో నేషనల్ డిఫెన్సు అకాడమీలో ఆరోజు సాయంత్రం కవాతు జరుగుతుంది; ఆ కవాతులు ఆయన సైనికాభినందనం స్వీకరిస్తారు- మరుసటి రోజు చౌ ఎన్ లై బొంబాయికి బయలుదేరుతారు; అక్కడ ఒక ఫిల్ము స్టూడియోను సందర్శిస్తారు; రాజభవన్‌లో బొంబాయి గవర్నరు విర్చాటుచేసే విందులో పాల్గొంటారు- డిసెంబరు 3వ తేదీన ట్రాంబేలోని అణుశక్తి సంస్థను అర్యోక్షర కేంద్రాన్ని సందర్శిస్తారు- పౌరసన్మానానికి హాజరౌతారు- డిసెంబరు 4వ తేదీన బెంగుళూరు వెళ్ళి, హిందుస్థాన్ విమానాశ్రయాన్ని ఇండియన్ టెలిఫోనుఇండస్ట్రీస్, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్సును సందర్శిస్తారు- ఆరోజు సాయంత్రం ఆయనగౌరవార్థం ప్రభుత్వం విందునిస్తుంది. డిసెంబరు 5,6వ తేదీలలో మద్రాసులో వుంటారు- ఈ రెండురోజులలో ఆయన ఇంటి స్థావన జరుగనున్నది- ఆ పరిసర ప్రాంతాలనుట్టలన్నీ నాగార్జునసాగర జలంలో యీదులాడుతాయి-తత్కారణంగా నాగార్జునకొండ శిఖాగ్ర భాగంపై నిర్మించబడు పురాతత్వ వస్తుప్రదర్శనశాల ప్రకృతి శోభావిలసితమై భాసిల్లగలదని నిపుణుల అంచనా.

సోషలిస్టుపార్టీ భవిష్యత్కార్యక్రమం

బిమ్లికుంట, నవం 27

వచ్చే జనరల్ ఎన్నికలలో తెలంగాణా ప్రాంతం నుండి సోషలిస్టు పార్టీ కేవలం పదకొండుగురు ఆయా శాసనసభ నియోజక వర్గాలనుండీ, ముగ్గురు పార్లమెంటు నియోజక వర్గాల నుండీ పోటీచేయ నున్నారని ఇక్కడ జరిగిన పార్టీ ప్రథమ సమావేశములో సోషలిస్టుపార్టీ సహాయ కార్యదర్శి శ్రీ కొన్నలగడ్డ రామలింగయ్య వ్యక్తపరచారు-

ఆంధ్రప్రదేశ్ సోషలిస్టు పార్టీలో 27,497 సభ్యులుఉన్నారు- అందు 21,364 సభ్యులు కరీంనగరం, శ్రీకాకుళం, విశాఖ పట్టణంలోనే ఉన్నారని శ్రీ రామలింగయ్య వివరించారు-

శ్రీ బి. నారాయణమూర్తి

పదవీ విరమణ

హైద్రాబాద్, నవం 27

ఆంధ్రప్రదేశ్ న్యాయశాఖ కార్యదర్శి శ్రీనారాయణమూర్తిగారు నవంబర్ 29 వ తేదీన పదవీ విరమణ చేస్తున్నారు- 25 ఏండ్లు ప్రభుత్వోద్యోగంలో చేరి అందరి మన్ననలు గాంచి శ్రీయుతులైనారు.

గ్రిల్ లోచ్ ఫ్యాక్టరీని సందర్శిస్తారు- పౌరసన్మానికి హాజరవుతారు. మరుసటి రోజు గవర్నరు విర్చాటు చేసిన విందుకు హాజరవుతారు.

డిసెంబర్ 7వ తేదీన చిత్తరంజన్‌లోని రైలింజను కార్ఖానాను, సింధ్రీ ఎరువుల ఫ్యాక్టరీని సందర్శిస్తారు.

శ్రీ చౌ ఎన్ లై డిసెంబరు 8వ తేదీన కలకత్తాకు వెళ్తారు- అక్కడ ఇండియన్ స్టాటిస్టికల్ ఇన్‌స్టిట్యూట్‌ను, శాంతినికేతన్, సందర్శిస్తారు- డిసెంబరు 10వ తేదీన బర్మాకు పయనమై వెళ్తారు.

నాగార్జున పర్వత శిఖరంపై ప్రదర్శనశాలనిర్మాణం

హైద్రాబాద్, నవం 27

నిన్న ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి అధ్యక్షతలో నాగార్జునసాగర్ బోర్డు సమావేశం జరిగింది- సమావేశానంతరంలో నాగార్జునపర్వత శిఖరాలపై ఒకచక్కని ప్రదర్శనశాల నిర్మించి అందు బౌద్ధమతానికి సంబంధించిన ప్రాచీన లభ్యవస్తు సముదాయమునుభద్రపరచి దానిని ప్రాచీనాంధ్ర బౌద్ధ మత ప్రశస్తికొక కళాఖండంగాను, స్మృతిచిహ్నముగాను రూపొందించవలసిందిగా తీర్మానించబడినది-

బదవశతాబ్ది అర్థభాగంలో సమగ్రదనుపుని శాలానికి పూర్వం ఆంధ్రప్రదేశంపై బౌద్ధమత ప్రభావంవల్ల ఆంధ్రులసాంఘిక జీవనంలో, సంస్కృతీ సభ్యతలో, కట్టూబొట్టువిధానంలో కలిగినమార్పుకుచిహ్నములుగా నాగార్జునలోయప్రాంతంలో లభించు వస్తుసముదాయమును సూచనంగా నిర్మించబడు ప్రదర్శనశాలలోనే భద్రపరచవలయునని తీర్మానించబడింది- నాగార్జునసాగర ప్రాజెక్టు నిర్మాణానంతరం అక్కడ శాలను మైళ్ళవ్యాపికంగా సూచన నగర ప్రతిష్ఠన జరుగనున్నది- ఆ పరిసర ప్రాంతాలనుట్టలన్నీ నాగార్జునసాగర జలంలో యీదులాడుతాయి-తత్కారణంగా నాగార్జునకొండ శిఖాగ్ర భాగంపై నిర్మించబడు పురాతత్వ వస్తుప్రదర్శనశాల ప్రకృతి శోభావిలసితమై భాసిల్లగలదని నిపుణుల అంచ ,

రైలు ప్రమాదంలో మృతుల సంఖ్య

145కు పెరుగుదల

మద్రాస్, నవం 27

అరియలూర్ సమీపంలో కూలిపడిన టుటికొరన్ ఎక్స్‌ప్రెస్ రైలు పెట్టెల నుండి మరొక కళేబరం బయటపడటంతో మరణించిన వారిసంఖ్య 145కు పెరిగినది. ఈ ప్రమాదంలో తుత్తునియలైన దక్షాలలోనే కార్యక్రమం ఇంకా పూర్తికాలేదు. నేటి ఉదయం 11-15 నిముషాలకు రైలు ఇంజను పెట్టెకిలీయబడినది-

ఆంధ్ర బ్యాంక్, లిమిటెడ్

స్థాపితము:- 1923.

హెడ్డాఫీసు- మచిలీపట్టణము

ఆంధ్రప్రదేశమంతటా, మద్రాసు లోను, బళ్ళారి (మైసూరు) లోను మా బ్రాంచీలు, సబ్‌ఆఫీసులు కలవు.

హైదరాబాద్ ఆఫీసు:- బి/10-711, బ్యాంకువీధి, సుల్తాన్‌బజారు.

సికింద్రాబాద్ ఆఫీసు:- 1359, జనరల్ బజారు.

విదేశమారకముతో సహా అన్నిరకముల బ్యాంకింగు వ్యాపారములు నిర్వహింపబడుచున్నవి.

వివరములు బ్యాంకు యొక్క ఏ ఆఫీసులోనైనను తెలిసికొనవచ్చును.

ఏలేశ్వరపు రామచంద్రమూర్తి,
ఎం. ఏ., సి. ఎ. ఐ. బి. బి.,
జనరల్ మేనేజరు.

ఆజంజాహి మిల్లు

కార్మిక సంఘ అధ్యక్షుని ఎన్నిక సన్నాహాలు

(స్వ. వి.)

వరంగల్లు, నవం 27

ఆజంజాహి మిల్లు కార్మిక సంఘం అధ్యక్షుని ఎన్నికలు ఈ నెల 29వ తేదీన జరుగనున్నవి. ఈ అధ్యక్షునుదనికి మొదట శ్రీయుతులు కె. సుదర్శన్, ప్రస్తుత అధ్యక్షుడు జె. రాధాకిషన్, ప్రజా సోషలిస్టు పార్టి నుండి టి. యల్. నర్సింహారావు, యస్. రామనారాయణగార్లు నామినేషన్ పత్రాలు దాఖలు చేసిరి. కాని చివర ఇద్దరు అభ్యర్థులు శ్రీ రాధాకిషన్‌కు అనుకూలంగా పోటీ నుండి విరమించుకొన్నారు-

మొత్తం నాలుగు వేల మంది కార్మికులలో యూనియన్‌లో 2500 మంది సభ్యత్వము కలిగి యున్నారు. వీరిలో ఎక్కువ మంది కాంగ్రెస్‌వారే నని తెలుపబడుతున్నది.

ఏది ఎట్లాయెనా కాంగ్రెస్ ప్రజా సోషలిస్టు పార్టీ అభ్యర్థులకున్న తీవ్రమైన పోటీ జరుగగలదు.

గత ఆదివారం హన్మకొండలో తంతి తపాలాశాఖ ఉద్యోగుల రిక్రియేషన్ క్లబ్బు ప్రథమ వార్షికోత్సవమును శ్రీయుతి అనిల్ దేశాయి ప్రారంభించారు. ఉత్సవ సమావేశములో మాట్లాడుతూ వారు ఇలా అన్నారు: తంతి- తపాలా శాఖ ఉద్యోగులు ఇటువంటి సమాజ వికాస సంస్థలను నడుపుచున్నందులకు చాలా సంతోషము. వారు సమాజాభ్యుదయానికై ఇంకా బాగా పని చేయాలి అని అన్నారు. తర్వాత శాస్త్రీయ సంగీతం మరియు ఆటల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులను ఇచ్చారు. తేనీటి విందు జరిగిన అనంతరం, క్లబ్బు కార్యదర్శి శ్రీ చంద్రశేఖర్ ధన్యవాద సమర్పణతో సమావేశం ముగిసినది.

సైనిక దళాల పతాక దినం

నిధి సేకరణకు డిసెంబరు 7న ప్రత్యేక కృషి

హైద్రాబాదు, నవం 28

డిసెంబరు 7వ తేదీన సైనిక దళాల పతాక దినం జరిపే సందర్భంలో రాష్ట్రాలలో నిధి సేకరించుటకు ప్రత్యేక కృషి జరుపబడుతున్నది.

నౌకా, విమాన, పదాతి దళముల సైనికులు, మాజీ సైనికులు, వారిపైన ఆధారపడివున్న వ్యక్తుల సంక్షేమంకొరకై ప్రతి సంవత్సరం ప్రత్యేకంగా డిసెంబరు 7నస్వచ్ఛంద విరాళాలద్వారా నిధులు సేకరింపబడుతాయి- కాగితపు త్రివర్ణ పతాకములు విక్రయించడం ద్వారా డబ్బు వసూలు చేయబడుతుంది.

సుమారు 65 లక్షల కాగితపు పతాకాలు, 1న్నర లక్షల మోటారు కార్ల పతాకాలు తయారు చేయబడి రాష్ట్రాలకు పంపిణీ చేయబడినవి- భారతదేశమంతటా ఈ పతాకాలను విక్రయించి రూ- 10,75,000 లు సేకరించాలని ఒకలక్ష్యం నిర్ణయించబడింది- గతంలో నిధిసేకరణ పట్టణ ప్రాంతాలవరకు మాత్రమే పరిమితమై ఉండేది- అయితే మాజీసైనికుల సహాయంతో ఈ సంవత్సరం గ్రామీణ ప్రాంతాలలో కూడా పతాకాలను విక్రయించుటకు తలపెట్టబడింది.

నౌకా, విమాన, పదాతి దళములు మాజీ సైనికులు, వారి కుటుంబాల మేలుకొరకై ఈ విధంగా సేకరించబడు డబ్బునుఖర్చుపెట్టే విధానం పతాకదిన నిధి కాలూకు నిర్వాహక సంఘం నిర్ణయిస్తుంది. రక్షణశాఖా మంత్రి ఈ నిర్వాహక సంఘానికి అధ్యక్షులు.

మన దేశానికి స్వాతంత్ర్యం రాకపూర్వం ప్రతిసంవత్సరం నవంబరు 11న (బిటిష్ సామ్రాజ్యమంతటా- భారతదేశంలో కూడా - స్మారక దినం జరుపబడుతూ ఉండేది- ఆరోజులలో మాజీ సైనికులు, యుద్ధంలో వికలాంగులైన సైనికుల సంక్షేమంకొరకు సంఘ కార్యకర్తలు ప్రజలకు కాగితపు పూలు విక్రయించి డబ్బు సేకరించేవారు- ఆ విధంగా విక్రయించబడిన పెంక్రాలలో నుంచి భారతదేశం వాటాకు కొద్దిడబ్బు మాత్రమే చేరుయించబడేది. మిగిలిన డబ్బు అంతా కామన్‌వెల్తు దేశాలకొరకు ఇంగ్లాండులోని కేంద్ర మాజీసైనికుల నిధికి జమకట్టబడుతూ ఉండేది.

భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత మాజీ సైనికులసహాయార్థమై మనదేశానికి ఇట్టి సొంత నిధిని ఏర్పాటు చేయడం ఎంతైనా సమంజసంగా వుంది.

జడ్జీలు, మెజిస్ట్రేట్ల సమావేశం

హైద్రాబాదు, నవం 27

ఆంధ్రప్రదేశ్ ప్రధాన న్యాయమూర్తి శ్రీ. సుబ్బారావుగారు హైద్రాబాద్, సికింద్రాబాద్ నగరాలు హైద్రాబాద్ జిల్లాల అందరు జడ్జీలు మెజిస్ట్రేట్ల సమావేశాన్ని డిసెంబర్ మొదటి తేదీన కోర్టుల నిర్వహణను గూర్చి చర్చించేందుకై సమావేశపరచుచున్నారు. ప్రధాన న్యాయమూర్తి స్వయంగా కొన్నికోర్టులకు వెళ్లి అవి ఎలానడుపబడుతున్నవి పరిశీలిస్తారు.

1956 ఏప్రిల్ 30వ తేదీన ఒక ప్రకటనద్వారా 1947 సంవత్సరపు పారిశ్రామిక వివాదములచట్టం నిమిత్తమై ఆంధ్రరాష్ట్రంలోని పంచదార పరిశ్రమ 1956 మే 26 వ తేదీ నుంచి ఆరునెలలవరకు ప్రజోపయోగకర సర్వీసుగా ప్రకటించబడిం

పంచదార ఉత్పత్తి

న్యూఢిల్లీ, నవంబర్ 27

ప్రస్తుతపుహంగాములలో నవంబరు 15 వ తేదీవరకు పంచదార ఫ్యాక్టరీలలో ఉత్పత్తి అయిన మొత్తం ఫ్యాక్టరీనుండి రవాణా అయిన సరుకు వరుసగా 0.42 లక్షల టన్నులు, 0 63 లక్షల టన్నులు ఉంది. కాగా, కిందటేడు ఇదేతేదీలలో ఉత్పత్తిఅయిన సరుకు రవాణా వరుసగా 0.34 లక్షల టన్నులు 0 64 లక్షల టన్నులుఉంది. కిందటేడువలెనే 15వ తేదీన ఫ్యాక్టరీలలో 3.81 లక్షల టన్నుల సరుకు నిల్వఉండగా, యీ ఏడు నవంబరు 15 వ తేదీన 5.03 లక్షల టన్నుల సరుకు నిల్వ ఉంది.

సైనిక దళాల పతాక దినం

నిధి సేకరణకు డిసెంబరు 7న ప్రత్యేక కృషి

హైద్రాబాదు, నవం 28

డిసెంబరు 7వ తేదీన సైనిక దళాల పతాక దినం జరిపే సందర్భంలో రాష్ట్రాలలో నిధి సేకరించుటకు ప్రత్యేక కృషి జరుపబడుతున్నది.

నౌకా, విమాన, పదాతి దళముల సైనికులు, మాజీ సైనికులు, వారిపైన ఆధారపడివున్న వ్యక్తుల సంక్షేమంకొరకై ప్రతి సంవత్సరం ప్రత్యేకంగా డిసెంబరు 7నస్వచ్ఛంద విరాళాలద్వారా నిధులు సేకరింపబడుతాయి- కాగితపు త్రివర్ణ పతాకములు విక్రయించడం ద్వారా డబ్బు వసూలు చేయబడుతుంది.

సుమారు 65 లక్షల కాగితపు పతాకాలు, 1న్నర లక్షల మోటారు కార్ల పతాకాలు తయారు చేయబడి రాష్ట్రాలకు పంపిణీ చేయబడినవి- భారతదేశమంతటా ఈ పతాకాలను విక్రయించి రూ- 10,75,000 లు సేకరించాలని ఒకలక్ష్యం నిర్ణయించబడింది- గతంలో నిధిసేకరణ పట్టణ ప్రాంతాలవరకు మాత్రమే పరిమితమై ఉండేది- అయితే మాజీసైనికుల సహాయంతో ఈ సంవత్సరం గ్రామీణ ప్రాంతాలలో కూడా పతాకాలను విక్రయించుటకు తలపెట్టబడింది.

నౌకా, విమాన, పదాతి దళములు మాజీ సైనికులు, వారి కుటుంబాల మేలుకొరకై ఈ విధంగా సేకరించబడు డబ్బునుఖర్చుపెట్టే విధానం పతాకదిన నిధి కాలూకు నిర్వాహక సంఘం నిర్ణయిస్తుంది. రక్షణశాఖా మంత్రి ఈ నిర్వాహక సంఘానికి అధ్యక్షులు.

మన దేశానికి స్వాతంత్ర్యం రాకపూర్వం ప్రతిసంవత్సరం నవంబరు 11న (బిటిష్ సామ్రాజ్యమంతటా- భారతదేశంలో కూడా - స్మారక దినం జరుపబడుతూ ఉండేది- ఆరోజులలో మాజీ సైనికులు, యుద్ధంలో వికలాంగులైన సైనికుల సంక్షేమంకొరకు సంఘ కార్యకర్తలు ప్రజలకు కాగితపు పూలు విక్రయించి డబ్బు సేకరించేవారు- ఆ విధంగా విక్రయించబడిన పెంక్రాలలో నుంచి భారతదేశం వాటాకు కొద్దిడబ్బు మాత్రమే చేరుయించబడేది. మిగిలిన డబ్బు అంతా కామన్‌వెల్తు దేశాలకొరకు ఇంగ్లాండులోని కేంద్ర మాజీసైనికుల నిధికి జమకట్టబడుతూ ఉండేది.

భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత మాజీ సైనికులసహాయార్థమై మనదేశానికి ఇట్టి సొంత నిధిని ఏర్పాటు చేయడం ఎంతైనా సమంజసంగా వుంది.

రేడియో

హైద్రాబాద్

411.0 మీటర్లు (730 కిలోసై)

గురువారం, నవంబరు 29

ఉ॥ 6-50 సుప్రభాత్ (భ), 7-00 తె-వా, 7-15 కార్యక్రమ వివరణ నోరి నాగభూషణం: వయోలిన్ 7-45 క-వా, 8-00 ఆంగ్లమున వార్తలు, 8-15 హిం. వా, 8 30 జవీద్ లతీఫ్: సితార్, 8-45 మహమ్మద్ ఇస్మాయిల్‌ఖాన్: 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 ఖయాల్ (భ), 12-50 మరాఠీలో వార్తలు, 1-00 శ్రీ సంసార్, 1-45 వేణువు (భ) 1 50 తె. వా, 2-00 ప్రసార సమాప్తి.

3-45 పాఠశాలలకు, 4-15 ప్రసార సమాప్తి.

సా॥ 5 30 రూపక సంగీతము (ఎ.భ) 5-40 స్థానిక ప్రకటనలు 5-45 హిందూస్థానీ సంగీతపాఠం, 6-00 అంబాదాస్ ఆప్టే, 6-15 జవీద్ లతీఫ్: సితార్ 6 30 గ్రామ సీమ ఊరుకాని ముచ్చటలు (స్త్రీలకు) ఎం. రాయిడరీ ప్రసంగము శిరోమణి రామాయణపఠనము గీతావళి (భ) మాటామంతీ, 7-00 తె.వా, 7-15 గ్రామసీమ రంగులరాట్నం ఆండర్ సన్ కథ చందమామరావే (భ) ఇది మీకు తెలుసునా?, 7-30 కాళిదాసు కావ్యజగత్తు: రాజర్షి ప్రసంగము తె- లక్ష్మణశాస్త్రి, 7-45 శ్రోతల ఉత్తరాలకు జవాబులు 7-50 నోరి నాగభూషణం, 8 30 ఇంగ్లీషులో ప్రసంగం, 8-45 బౌద్ధమతంపై సింబోజియం, 9-00 ఆంగ్లమున వార్తలు, 9-15 ఉర్దూలో వార్తలు, 9-30 ప్రకటింపబడును, 10-30 ప్రసార సమాప్తి.

విజయవాడ

357 1 మీటర్లు (840 కిలోసై)

ఉ॥ 6-00 స్వాగతము, 6-55 ప్రసార విశేషాలు, 7-00 (తె-వా) 7-15 భజన్ (భ), 7-30 నీలారామమూర్తి, 8-00 ఆంగ్లమున వార్తలు, 8-15 ప్రసార సమాప్తి-

మ॥ 12-30 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు, 1-00 మహిళామండలి, 1-30 గానసుధ (భ), 1-40 హిం-వా, 1 50 తె- వా, 2-00 క్లారినెట్: నిలయ విద్వాంసుడు, 2-10 ఉన్నత పాఠశాల విద్యార్థులకు, 2-40 క్లారినెట్: నిలయ విద్వాంసుడు, 2-50 ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు, 3-20 ప్రసార సమాప్తి-

సా॥ 5-30 త్రిపురారి భట్ల శ్రీరామమూర్తి: వయోలిన్, 5-45 సంగీతశిక్షణ, 6-00 స్థానిక ప్రకటనలు, వాతావరణము, 6 05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె- వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7 30 కాళిదాసు కావ్యజగత్తు: రాజర్షి ప్రసంగము, 7-45 త్రిపురారిభట్ల శ్రీరామమూర్తి: వయోలిన్, 8-00 ఆంధ్రదేశపు జానపద గీతాలు, 8-15 రుద్రరాజు సుబ్బరాజు, 8-30 ఇంగ్లీషులో ప్రసంగం, 8-45 బౌద్ధమతంపై సింబోజియం, 9-00 ఆంగ్లమున వార్తలు, 9-15 గీతావళి: ఎమ్ పద్మ, 9 30 ప్రకటింపబడును, 10-00 ప్రసార సమాప్తి.

తెలుసుకోండి!

కొత్తఢిల్లీ, నవంబర్ 27

ఎర్రకోటను సందర్శించడానికి పట్టే వీక్షకుల సంఖ్య 1951- 52 లో 2,74,354 నుంచి 1955- 56లో 6,40,224కి పెరిగింది-

జర్మనీలోని పారిశ్రామిక సంస్థలలో ప్రస్తుతం 263 మంది భారతీయులు శిక్షణ పొందుతున్నారు-

ఇండియాలో ప్రస్తుతం మోటారు కార్లను ఉత్పత్తి చేస్తున్న కిరంపెనీలకు ఏలా పెరిగి 33,000 కార్లను తయారుచేయగల సామర్థ్యం వుంది-

1952-53లో ఇండియాలో 15,50,99,000 తపాలపత్రం అంకితాలు జారీలో అవుల సంఖ్య 4,93,48,000, గేదెల సంఖ్య 2,18,42,000 ఇవి పిడాకి మొత్తం సుమారు 51,00,00,000 మనుషుల పాలు ఇచ్చేవి-

స్వతీయ ప్రణాళికా కాలంలో భారతీయ రైల్వేలలో రోజుకొకటి సగటున అదనంగా 95 మంది నిండ మిందడానికి వీలు అవుతుందని భావించ బడుతున్నది. అనగా ప్రణాళికా కాలం పూర్తిఅయే లోగా అదనంగా సుమారు 165,000 మంది నియమించ బడతారన్నమాట-

వెంకటేశ్వరావారు

గుబ్బాబుచ్చయ్యగారి వెంకటేశం కమీషన్ ఏజంటు

టెలిఫోన్ నం. 4941

(కల్లాడు కేట్లు)

హైద్రాబాద్, 27-11-1956

120 కేజీల బస్తా ఒక్కంటికి

కొడ్డు బియ్యం	52-0-0	54-0-0
సంబల్లు కొ॥	53-0-0	54 0-0
సంబల్లు పొ॥	59-0-0	61-0-0
సాంబల్లు	68-8-0	72-0-0
పాకలు	40-0-0	42-0-0
వరంగల్ సాం॥	72-0-0	75-0-0
కందులు పెద్దవి	46-0-0	47-8-0
కందులు చిన్నవి	42-0-0	43-8-0
మినుములు	55-10-0	57-8-0
పెసరలు	46-0-0	47-0-0
శెల్లం	39-0-0	44-0-0
తెల్లజొన్నలు	47-0-0	53-0-0
పచ్చజొన్నలు	38-0-0	40-0-0
మిరపకాయలు	91-0-0	190-0-0
పసుపు	55-0-0	69 8-0
పెనక్కు		47-8-0
ఉల్లిగడ్డ కొత్త॥	8-0-0	16-0-0
ఉల్లిగడ్డ పాత॥	15-0-0	22-0-0
చింతపండు కొత్త॥	45-0-0	60-0-0
యెర్రనువ్వులు		102-8-0
తెల్లనువ్వులు	105-0-0	125-0-0
ఇలాతిపలుకుచి॥ (సం॥ 1.3)		55-0-0
శోభనశక్కరి (సం॥1 3)		69-8-0
పెద్దకందిపప్పు	61-0-0	62-0-0
చిన్నకందిపప్పు	55-0-0	57-0-0
శనగపప్పు	51-0-0	59-0-0
ఎనరపప్పు	66-0-0	68-0-0
మినుపపప్పు	76-0-0	78-0-0
అంకపిండి		52-0-0
కనియాలు	56-4-0	63-12-0
జొన్నెర్లు		39-0-0

12 కేజీల మణుగు

అల్లం	4-8-0	5 0-0
యెల్లిగడ్డ	8-0-0	9-0-0
పల్లుకూలి		16-2-0
ఆలుగడ్డ		

40 కేజీల మణుగు

నెయ్యి	120-0-0	130-0-0

ఈ ప్రకారము ఈరోజు అయిన ధరలు వ్రాయించినాము. గిట్టిన సరుకులు పంపవచ్చును- తెప్పించుకోవచ్చును-

పెండి, బంగారు ధరలు

నముద్రాల రాఘవులుగారి చంద్రయ్య దుకాణం.

సిద్ధంబర్ బజార్

టెలిఫోన్ నం.4890.

హైద్రాబాదు, నవం 27

బంగారం	104-4-0
అశోకచక్ర	104-12-0
నవరసు	69- 8-0
పెండి 100 తు॥	173-0-0
బిల్లర	1-12-0

భారత దేశములో ప్రఖ్యాతివహించిన మందు

జిందా తిలిస్మాత్

తలనొప్పి, దగ్గు, జలుబు, కోరిజ, ప్లేగు, కలరా, తేలుకాటు, అజీర్ణవ్యాధులకు అమోఘమైన ఔషధము

మరియు

అన్నివిధములైన శరీర బాధలకు

ప్రతిచోట అమ్మబడును రు. 1-8-0, 0-12-0 & 0-6-0

జిందా తిలిస్మాత్

ఫ్యాక్టరి

(Universal) హైద్రాబాద్-(ద)

"ఇచ్చట నేను అధికారిని!"

"నామాట శాసనం! నాకు ఓకప్ వేడిపాలు కావలెనంటే 'నాకు ఓకప్ వేడిపాలు ఇస్తారా?' అనక్కరలేదు, నేను అందుకోసం చాలాసేపు వేచియుండ నవసరములేదు. నేను అలా కేకవేశానంటే అవి క్షణంలో సిద్ధం! అదే సామర్థ్యమయిన సేవ అంటాను. మరి మీరు అట్టి సామర్థ్యమయిన సేవ యొక్క కిటుకును తెలిసికోవాలనుకొంటే, అది బర్‌షేన్. ఇంక, బర్‌షేన్ అట్లు ఎలాగున చేసింది అని నన్ను అడుగకుడు, నేను వస్తు విజ్ఞానశాస్త్రము చదువలేదు. అయితే మీరు ఎల్లప్పుడూ దిగువ విషయమును చదువ వచ్చును.

బర్‌షేన్ ఆధునిక జీవితం కొరకు బర్మా-షెల్‌వారి ఉత్పత్తి. అది, మిక్కిలి శక్తి వంతరూపమున వంట చెరకును-అనగా గ్యాస్, ప్రతిగృహానికి సమకూర్చుచున్నది. బర్‌షేన్ గొట్టములిందు అమర్చబడినవరం లేనట్టి గ్యాస్‌తనుక అది ఎచ్చటనైనను ఉపయోగించబడవచ్చును. ప్రతి గృహిణియు ఈ ఆధునిక వంట చెరకును ఆమోదించును. బర్‌షేన్ అమెయొక్క వంటలన్నిటినిత్వరగాను సామర్థ్యంగాను ముగించును. బర్‌షేన్ నిజంగా జీవితమును సుఖవంతంగా జేయును.

బర్‌షేన్

- సుఖ జీవితానికి!...

మీ ప్రాంతీయ బర్‌షేన్ ఏజంటు: యమ్‌సన్ ఇంజినీరింగ్ కార్పొరేషన్

142, రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్. ఫోన్: 6232.

మరియు

హింద్ ఎలక్ట్రానిక్స్

ఆలిక్ రోడ్, హైద్రాబాద్-(ద)



దగ్గు, పరిశ్రమనవ్రేళ్కించిన బాధను

సారితిన్

పెట్టేవంటు 1రు మాత్రమే.

గొంతు, ఊపిరితిత్తులను రక్షించును

అహమద్ అండ్ కంపెనీ

నవీన రకముల అందమైన చీరలు

ఫైషన్స్

పార్కులేన్(ఫోన్:6258)సికింద్రాబాద్

FASHIONS PARK LANE SEC'BAD PHONE: 6258

నేడు, రేపు.

సా॥ 2-30 గం॥ ప్రత్యేక మ్యాటినీలు.

ఆంధ్ర టాకీస్ సమర్పించు

'మోహిని భస్మాసుర'

(తెలుగు)

తా॥ పుష్పవల్లి- ఎ.వి. సుబ్బారావు- రేలంగి.

అశోక్ — హైద్రాబాద్.

(Trupix)

శివసంయుక్తవారము

ఫిలిమ్‌స్తాన్ వారి

'దుర్గేశనందిని'

(గేవాకలర్‌లో)

తా॥ బిరారాయ్, బ్రిజీకపూర్, నళినీజయవంత్.

అశోక్ మనోహర్

హైద్రాబాద్ సికింద్రాబాద్

ఫిల్మిస్తాన్ డిస్ట్రిబ్యూటర్స్ (ఇండియా) ప్రైవేటు లిమిటెడ్

Trupix



పక్షవాతములకు
ఓరిమూలి ఆయిల్ రెండు
పక్షవాతమును నివారించును
నిలువదు
బాటిలు రెండు రూపాయలు * 6 బాటిళ్ళకు రెండు రూపాయలు
మైసూర్

గ్రామ వార్తలు

ఉపాధ్యాయ సంఘ ఎన్నికలు

నవాబుపేట, నవం 27

జనగామ తాలూకా ఉపాధ్యాయ సంఘ ఎన్నికలు 9-12 56 రోజున జరుగుటకు నిర్ణయించబడి ఈ నవంబర్ నెల ఆఖరు తేది వరకు నామినేషన్లు అందజేయుటకుగాను కోరబడినందున 'నవాబుపేట కేంద్ర పాఠశాలానుబంధ ఉపాధ్యాయుల సమావేశము 2-11-56 సా॥ 4 గంటలకు కేంద్ర పాఠశాల ప్ర. ఉ. లగు శ్రీ కె. కిషన్‌రావుగారి అధ్యక్షతన జరుపబడి అందు సంఘ ప్రాముఖ్యుడైన శ్రీ పి. వెంకటయ్యగారు ప్ర. ఉ. చీటూరు, శ్రీరామ్ నారాయణ శ్రీ జి. అమృతరావుగారలు పాల్గొనిరి. శ్రీ యస్- సి- వేంకటాచార్య (కార్య నిర్వాహక వర్గ సభ్యుడు తా- ఉ. సంఘము) సంఘముచేయుచున్న సేవ మరియు జరుగనున్న సర్వసభ్య సమావేశము (తా॥ మహాసభ) ఎన్నికల గూర్చి వివరంగా తెలిపిరి. పిదప శ్రీ ఆచార్య (పర్యింగ్ కమిటీ మెంబర్) గారిచే తేనీటి విందు జరుపబడి వారి కృతజ్ఞతతో సమావేశము ముగిసెను.

పురాణ కాలక్షేపము

నవాబుపేట, నవం 27

జనగామ తా॥ నవాబుపేట గ్రామములో స్థానిక శివాలయములో గత ఆశ్వీయుజ శు॥ 15 మొదలు కార్తిక శు॥ 15 వరకు ధర్మపురి నివాసులగు శ్రీ కె- లక్ష్మీకాంతశాస్త్రిగారిచే కార్తిక మాహాత్మ్యము జైమిని భారతము ద్రోణపర్వము ప్రతిదినము ఉదయం సాయంత్రం రెండుపూటల పురాణ కాలక్షేపము చేయబడినది. గ్రామపౌరులచే కార్తిక పౌర్ణమి పర్వదినసందర్భములో రూ- 210 విలువగల మేనా శ్రీ లక్ష్మీకాంతశాస్త్రిగారికి ఇవ్వబడెను. ముఖ్యముగా ఈ గ్రామములో ప్రతి వత్సరము ఏ ఒక పురాణమో, హరికథా కాలక్షేపమో వరుసగా చెప్పబడుచున్నది- గత వత్సరాలలో రామాయణం, భారతం మొదలగు మహాపురాణములు, హరికథలు చెప్పించబడెను.

హరిజన యువకుని హత్య

జనగామ, నవం 27

తా॥ జనగామనుమీదంలో వడ్లిచెర్ల అను గ్రామములో ఒక స్త్రీకులన కలిగిన పరస్పర వేదాభిప్రాయములచే పైగ్రామనివాసియగు హరిజనుడు హత్య చేయబడినాడు. 20-11-56 మంగళవారం రాత్రి ఇరువురు ఒకచోటనే పడుకొన్నారట. గండి అయిలయ్య గండి అబ్బయ్య అను వారలు మధ్య రాత్రి తనపద్ద గస్తుగా దాచుకొనియున్న చిన్నకత్తిచే అబ్బయ్య గొంతుకలో పొడిచి పారిపోయినాడని గాయపడిన వ్యక్తి అరుపులకు కొందరు మేల్కొనగా గాయపడిన అతను తనను అబ్బయ్య చంపి పారిపోయినాడని తెల్పి ప్రాణములు విడచినాడని తెలుస్తున్నది.

గృహవసతికి స్థలదానము

పెదఉప్పుల, నవం 27

బీదవారికై 5 ఎకరముల భూమి గృహవసతికి దానముగా పెదఉప్పుల గ్రామమున నవాబ్ సాలాదేదార్ ఖాన్ ఇచ్చుటకు వాగ్దానము చేసినారు. వీరిని బి- శంకరయ్య పంచాయత్ సెక్రటరీగారు దానము ఇవ్వవలసినదిగా కోరిరి.

వ్యవసాయ పశు సంపద

అభివృద్ధికి కొత్త పథకాలు

న్యూఢిల్లీ, నవంబరు 27

భారతీయ వ్యవసాయ పరిశోధనా మండలి నలభై సంఘం వ్యవసాయానికి పశు పోషణకూ మత్స్య పరిశ్రమకునంబంధించిన 200 పైగా పథకాలను ఆమోదించింది. ఈ పథకాలకింద సుమారు 108 కోట్లు ఖర్చు అవుతుందని అంచనా వేయబడింది- భారతీయ వ్యవసాయ పరిశోధనా మండలి ఉపాధ్యక్షుడు, ఇండియా ప్రభుత్వం అదనపు కార్యదర్శి అయిన డాక్టర్ ఎమ్- ఎస్- రంధవా సమావేశానికి అధ్యక్షత వహించారు. రాష్ట్ర ప్రభుత్వాల వ్యవసాయ, పశు పోషణ పశు వైద్య శాఖల డైరెక్టర్లతోపాటు సెంట్రల్ రిసెర్చి ఇన్‌స్టిట్యూటు డైరెక్టర్లు, సెంట్రల్ కమొడిటీ కమిటీ ప్రతినిధులు మొదలైనవారు కూడా సమావేశంలో పాల్గొన్నారు. నలభై సంఘం మొత్తం 300 ప్రతిపాదనలను పరిశీలించి వాటిలో సుమారు 200 పథకాలను ఆమోదించింది- ఈ పథకాలలో ముఖ్యంగా పేర్కొనదగినవి ఇవి:

ఉప్పు నేలలను క్షార సంబంధమైన నేలలను దేశ వ్యాప్తంగా కూడు చేయడానికి ఒక సమన్వితమైన పథకం, ఉద్యానవన పరిశోధనల నిర్వహణ నిమిత్తం దేశాన్ని 5 మండలాలుగా విభజించాలనే ప్రతిపాదన- ప్రతిపాదనప్రకారం ప్రతి మండలంలోనూ ఒకపరిశోధనాలయం నెలకొల్పబడుతుంది- (ఈ పరిశోధనాలయం రాష్ట్రీయ పరిశోధనా సంస్థలతో సన్నిహితంగా సహకరిస్తుంది-) మామిడి, నిమ్మ, ద్రాక్ష, జామ, అనాస, ఆకులు తోటలను గురించి తీవ్రతరంగా పరిశోధనలు సాగించడం, ఇవిగాక వివిధ ప్రాంతాలలో కాయగూరలను అభివృద్ధి చేయడానికి కొన్ని పథకాలు ఆమోదించబడ్డాయి- పూలతోటల అభివృద్ధి పరిశోధనకు సంబంధించిన కొన్ని పథకాలను కూడా నలభై సంఘం ఆమోదించింది-

గొడ్లు, గొర్రెలు, కోళ్ళు, మేకలు మొదలైన పశు జాతుల అభివృద్ధికి సంబంధించిన కొన్ని పథకాలు పశువుల జీర్ణ శక్తి, పాడి పరిశ్రమ, పశు జాడ్యాలు, తోళ్ళు, మత్స్య పరిశ్రమ, వీటిని గూర్చిన కొన్ని పరిశోధనా పథకాలు ఆదరణ యోగ్యమైనవిగా నలభై సంఘం సిఫార్సు చేసింది- అంతేగాక, వ్యవసాయానికి పశు పోషణకు సంబంధించిన ఆయా విషయాలను గురించి, కర పత్రాలు మొదలైనవి తయారుచేసి ప్రచురించడానికి ఒక సమగ్రమైన కార్యక్రమం రూపొందించబడింది- వీటి అన్నిటికి తోడు వ్యవసాయ ఆర్థిక శాస్త్రం గణాంక శాస్త్రానికి సంబంధించిన అనేక పథకాలు కూడా ఆమోదించబడ్డాయి-

కవితా గానము

పతితమానవ సేవాసంఘము

పతిత మానవ సేవాసంఘమువారి యాజమాన్యమున ది- 29 - 11 - 56 గురువారం సాయంత్రం 6॥ 6-30 లకు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ సాంఘిక సేవా శాఖా మంత్రి శ్రీ డి. సంజీవయ్యగారి అధ్యక్షతన రాష్ట్రపతి రోడ్డునందలి శ్రీ బూర్గుల మహదేవ్ హాలులో సభ జరుగును. నాటి సభలో విశాలాంధ్ర మహాసభాధ్యక్షులు శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు "సాంఘిక సేవ" అను విషయముపై ఉపన్యసింతురు. అనంతరం ప్రజా కవి, ఆంధ్ర కాన్సర్డుహ, శ్రీ శ్రీ వేదాంత కవి కవితాగానం చేయుదురు-

1956
హిందూ వారసత్వ చట్టము

సులభమగు తెలుగులో విపులమగు వ్యాఖ్యానముతో నరికొత్త తీర్పులతో చక్కని ఉదాహరణలతో ప్రతి హిందువునకు అత్యవసరమైన గ్రంథము.
160 పుటలు: వెల రు. 2-0-0.
(పోస్టేజి 0-12-0)
వలయువారు:
లా రిపోర్టరు, బాపట్ల

క్రొత్త సినిమా థియేటరు

(స్వ. విలేఖరి)

గుంటూరు, నవం 27

మాజీ మునిసిపల్ చైర్మన్, పెన్షన్ యోధులు అయిన కిడాంబి రంగాచార్యులు, అరండలు పేట మొదటి లైనులో "శేషమహల్" అను ఒక క్రొత్త సినిమా థియేటరునకు 21వ తేదీన శంకుస్థాపన చేశారు. పలువురు తత్సందర్భంలో విచ్చేశారు- కలెక్టరు శ్రీ టి. లక్ష్మీపతిగారు కూడా వచ్చారు. సారథి స్టూడియో ప్రొప్రయిటరు, ప్రముఖ ఫోటోగ్రాఫరు అయిన శ్రీ కె. పి. సారథిగారు అతిథులకు స్వాగతంచెప్పారు. కండ్లు, కాంబూలం ఇచ్చారు.

ఈ సినిమా థియేటరుతో ఈ నగరంలోని మొత్తం థియేటరుల సంఖ్య తొమ్మిది అవుతుంది-

ఎన్. ఎస్. ఎస్. నాయకుల రాక

అఖిల భారత రాష్ట్రీయ స్వయంసంఘ నాయకులు శ్రీ శాలూ సాహెబ్ అప్టే 21వ తేదీ సాయంకాలం శ్రీ ముక్కాముల అమరేశ్వరరావు గారి గృహములో జరిగిన పెద్దల సమావేశములో రాష్ట్రీయ స్వయం సేవక సంఘం, దానికృషి, ఆశయాదర్శాలను గూర్చి ఉపన్యసించారు. హిందూ సంస్కృతి నాశనం గావటంతో హిందూదేశం పతనావస్థకు వచ్చిందనీ, ఈ దుస్థితిని తొలగించటానికి నిర్విరామ కృషి జరగాలనీ ఆయన అన్నారు.

పలువురు ఆప్టేగారిని కొన్ని ప్రశ్నలు అడిగారు. వారు వానికి తగిన సమాధానాలు ఇచ్చారు. తేనీటి విందు కూడా జరిగింది.

ఎన్. జి. జి. ఓ. ల సభ

గుంటూరుజిల్లా ఎన్. జి. జి. ఓ. సంఘ సాధారణసభ ఇటీవల ఎన్-జి. జి. ఓ- భవనంలో శ్రీ సి. హెచ్. వెంకట్రావు అధ్యక్షతన జరిగింది.

శ్రీ ఎ రామచంద్రరావు మాట్లాడుతూ (ఎన్. జి. జి. ఓల కోర్కెలను గురించి) మన కోర్కెలు నెరవేరాలంటే మనలో ఐక్యత, ఐక్యత, నిజాయితీ ఉండాలనీ మనకన్నా వెనక ఆందోళన ప్రారంభించిన అనేకులు తమ కోర్కెలు కొంతవరకైనా నెరవేర్చుకోగలరనీ, మనవి నెరవేర లేదంటే దానికి కారణం ఏమిటో తెలసికోవాలనీ అన్నారు- ఆయన ఇంకా యిలా అన్నారు:

"మనం మన కోర్కెలన్నింటినీ ఒక్కసారిగా నెరవేర్చుకుని ఆదిగడం లేదు. పందవర్ష ప్రణాళిక మూడవదిగా ఒక ప్రణాళిక ఏర్పాటు చేసి దాని పరిశీలనం మొదటి సంవత్సరం ఎల్. డి. సి. సుపరిస్థాలకూ, రెండవ సంవత్సరం యు. డి. సి. సుపరిస్థాలకు, ఆలా ప్రతి సంవత్సరం ఒక్కొక్క తరగతి వాళ్ళ కోరికలు కొంతవరకైనా నెరవేస్తే అన్నివిభాగాలవారుంటారు. ఈ విధమయిన వాగ్దానం చేయమని ప్రభుత్వాన్ని అడుగుదాం, అది యివ్వనంటే ఏం చేయాలి? కట్టిగా అడగాలి. ప్రతి ఒక్క ఎన్. జి. జి. ఓ. ఒకనికలయిన వర్కరుగా తనిచేయాలి. ఎన్. జి. జి. ఓ. అసోసియేషన్ గట్టి పరచుకోవాలి. తద్వారా మన పరిస్థితులను చక్కదిద్దుకోవాలి.

అనంతరం ఈ తీర్మానాలు చేయబడినవి:

(1) ఆఫీసుటైము 10-30కు పెట్టడం ఎన్. జి. జి. ఓ. లకు చాలా యిబ్బందిగా ఉన్నది. అత పెందలకడే భోజనం చేయటం అలవాటు లేదు. భోజనం చేసిన తర్వాత నే ఆఫీసుకు రావటం సాధ్యపడుతుందని ఈ సంఘం వారు తీర్మానించారు.

(2) నౌకరీ సౌకర్యాలకు సంబంధించిన విషయాలపై ప్రభుత్వం త్వరపడి నిర్ణయాలకు వచ్చేటట్టుగా ఎన్. జి. జి. ఓ. లు అనమ్మతిని తెలియజేస్తున్నారు. ఆఫీసులో పనిచేయు కాలము మొదలగు వానిని గూర్చి రాష్ట్రీయ సంఘం వారితో ఆలోచించాలని మనవి చేస్తున్నారు.

(3) ఎన్- జి- జి- ఓ- ల పిల్లలు మొదటి సవత్సరం తప్పినా, జీతంలో వారికిచ్చే తన్సెషన్ రెండవ సంవత్సరం కూడా మద్రాసు ప్రభుత్వం వారు చేస్తున్నట్టుగా) ఇంచవలసిందిగా ప్రభుత్వాన్ని ఈ సంఘం వారు కోరుతున్నారు.

సమాజవికాస కార్యక్రమం

ప్రజాప్రతినిధుల సన్నిహిత సంబంధం

హరిద్వార్, నవంబరు 27

సమాజ వికాస కార్యక్రమంలో పార్లమెంటు సభ్యులు, రాష్ట్రశాసన సభ్యులు సన్నిహితసంబంధం ఏర్పరుచుకోవలసిన తరుణం వచ్చిందనీ, కేంద్ర మంత్రిత్వ శాఖలు నెలకొల్పేటి అభివృద్ధి శాఖలవారు కూడా ఈ కార్యక్రమంలో సన్నిహిత సంబంధం ఏర్పాటు చేసుకో... అని కేంద్ర సమాజ వికాస మంత్రి శ్రీయస్. కె. డే- సమాజ వికాస కార్యక్రమాన్ని గురించిన క్విజ్ సంతకాల్ స్త్రీయ గోష్ఠిలో ప్రసంగిస్తూ విజ్ఞప్తి చేశారు.

పార్లమెంటు సభ్యులలో కూడిన సమాజ వికాస కార్యక్రమ సలహా సంఘం త్వరలో నెలకొల్పబడగలదనీ ఆ సంఘం జిల్లా జిల్లా గా సమాజ వికాస కార్యక్రమం అమలు జరుగుతున్న వివిధ ప్రాంతాలలో పర్యటించగలదనీ, కేంద్రప్రభుత్వ యొక్క వివిధ మంత్రిత్వశాఖలు అభివృద్ధి శాఖలను నెలకొల్పనున్నవనీ శ్రీ డే చెప్పారు.

వేలాది ప్రజలచే ఉభయ లామాల దర్శనం

కొత్తఢిల్లీ, నవంబర్ 27

నేడు దలైలామా, పంచన్‌లామాలు రెండు వేలమందికి పైగా దర్శించారు.

హైదరాబాద్ భవనంవద్ద దలైలామా దర్శనానికై దాదాపు వేయి మంది క్యూలో నిలబడినారు. దలైలామా ఒక ఉన్నతాసనంపై పరిపేష్టడయి ఉదయం 9 నుండి 10 గంటల వరకు ఒకరొకరికి దర్శనమిచ్చారు. ఇక్కడికి వచ్చిన బుద్ధ యాత్రీకులు నగరంలోని ఆసక్తి పరులు చిన్న పెద్ద వీరి దర్శనం చేసుకొని పాదాలను స్పర్శించి ఆశీర్వాదాన్ని పొందారు. లామాను దర్శించినవారిలో విద్యార్థులు గలరు.

కోటా హౌస్‌లో గల పంచన్‌లామాను కూడా వేలాది ప్రజ దర్శించినది.

వీరుభయులూ నేటి ఉదయం రాజఘాట్‌కు వెళ్ళి గాంధీ సమాధిని పుష్పగుచ్ఛంతో పూజించారు. గాలిన కోజాంపాటుగా జరుగుతున్న విశ్వశాంతి గోష్ఠిలో పాల్గొంటున్నారు.

1956 క్రిస్టమస్ సెలవులలో కన్సెషనల్ రిటర్న్ టికెట్లు

1956 డిశంబరు 15 వ తేదీ నుండి 1957 జనవరి 5 వ తేదీ వరకు (రెండు రోజులు కలిపి) అన్ని రైల్వేలపైన 150 మైళ్ళకు లేక అంతకు ఎక్కువ దూరము గల ఏ రెండు స్టేషనులమధ్య స్థానికమరియు (తూర్పు) బుకింగ్ ద్వారా ఒకటి, రెండు, మూడు తరగతులకు 13/4 (ఒకటి ముప్పావుతక) ఒకే ప్రయాణపు రేటులో కన్సెషనల్ రిటర్న్ టికెట్లు ఇవ్వబడును. 150 మైళ్ళదూరము ప్రకారము 150 మైళ్ళకంటె తక్కువభాగపు ఏ రెండు స్టేషనులమధ్య కూడా కన్సెషనల్ రిటర్న్ టికెట్లు ఇవ్వబడును అయితే 150 మైళ్ళకుగల కన్సెషనల్ రిటర్న్ రేటు రెండు సింగిల్ ప్రయాణపు రేటుకంటె తక్కువ యుండవలెను.

అడ్వాన్సు బుకింగ్ సందర్భములో ప్రయాణము ఆరంభించిన తేదీనుండిగాని లేక, రిటర్న్ టికెట్లు జారీచేయబడిన తేదీనుండిగాని తిరుగు ప్రయాణము 15 రోజులలోగా ముగిందవలెను. తిరుగు ప్రయాణములో ప్రయాణము ఆపుటకు వీలులేదు. తిరుగు ప్రయాణము మొదలుపెట్టకమునుపు ప్రయాణీకులు తమయొక్క సరియైన తేది నమోదు చేసుకొనుటకుగాను తమ రిటర్న్ సగము టికెట్టును బుకింగ్ ఆఫీసులో చూపించవలెను. ప్రయాణీకులు తమ రిటర్న్ టికెట్లపై తిరుగు ప్రయాణము తేదీ నమోదుచేయించకపోయినను లేదా తిరుగుప్రయాణములో ప్రయాణము ఆపుదల చేసినను అట్టివారు టికెట్టు లేకుండా ప్రయాణము చేయువారుగా భావించబడుదురు.

అమలులో నున్న నిబంధనలు, షరతులు క్రియాకారము టికెట్లు ఇవ్వబడును. పూర్తి వివరములు సంబంధించిన స్టేషనుమాస్టర్ల నుండి పొందవచ్చును.

సెంట్రల్ మరియు వెస్టరన్ రైల్వేస్

నోటీసు

నా క్లయింట్లు అలంపూరు కాపురస్తులు తిరువీధుల చంద్రశేఖరరెడ్డి, రాజశేఖరరెడ్డిగారలు ముషీరాబాదు కాపురస్తులు శ్రీ హాజీమహమ్మద్ అబ్దుల్ అజీజ్ గారి కుమారుడు శ్రీ హాజీమహమ్మద్ ఇబ్రహీంగారి తాలూకు హైదరాబాదు నగరములోని ముషీరాబాదులో చేరిన బాకారంలో 1-5-1 యింటినంబరుగల స్థలము అందులోని రహత్ మహల్ అను పేరుగల సినిమా థియేటరు అందలి యావత్తు మెషినరీ సామానులు, రెస్టారెంటు, సదరు థియేటరుకు ప్రక్కనుగల 2 కొట్లు ఖరీదుచేసి 24-11-56 తేదీన క్రయ ఎగ్రిమెంటు వ్రాసుకునియున్నారు. మిగతా క్రయధనం 31-12-56 తేదీలోపలయిచ్చి క్రయ దస్తావేజు వ్రాయించుకుని స్వాధీనపరచుకొనగలరు. సదరు విషయములో యెట్టి క్లెయిములుగాని అభ్యంతరములుగాని కలవారలు నాకు సదరు విషయములు 15-12-56 లోపల తెలియజేయవలెను. దరిమిలా వచ్చే క్లెయిములు అభ్యంతరములు చెల్లనేరవు.

6-2-655 కొనరాజు సూర్యనారాయణ
ఖైరతాబాద్ అడ్వకేటు.
హైదరాబాద్. 27-11-56.

అమ్మకమునకు

1. ఖైరతాబాదులో స్వాధీనములోగల రెండు ఇండ్లు.
2. ఎ. సి. గార్డ్సు నందు 5000 చ. గ. స్థలము గల మంచి అందమైన బంగ్లా.
3. ఎ. సి. గార్డ్సు టెక్నికల్ కాలేజి వెనుక మంచి కట్టడము గల ఒక ఇల్లు.
4. అంబర్‌పేటలో పెద్ద ఇల్లు కాచిగూడ స్టేషను నుండి మైలులోపు ఉండును.

వెంటనే అమ్మకమునకు

ఖైరతాబాదు నందు (మాతృక) చనిపోయిన వారిఆస్తి, విభాగములకు సంబంధించినట్టిది. నల్లా, లైటు అన్ని వసతులు గల నం. 6-2-932 ఒక పెద్ద బంగ్లా గలదు.

వివరములకు సంప్రదించండి:

అలీ బ్రదర్స్ ఫోన్: 5050.

మోజంజాహీ మార్కెట్, హైదరాబాద్.

18 వ మహత్తర వారము

మోహన్ సేగల్ 'న్యూఢిల్లీ' వారి

తా॥ వైజయంతిమాల- కిషోర్‌కుమార్-

లిబర్టి రాయల్

హైదరాబాద్. హైదరాబాద్.

Trupix శ్రీ సినీ కార్పొరేషన్ రిలీజ్-

14 వ సంయుక్త వారము

ఎ.వి.ఎమ్. "చోరీ - చోరీ" వారి

ప్రభాత్ హైదరాబాద్.

Trupix) శ్రీ గణేష్ ఫిల్మ్స్ రిలీజ్.

30-11-56 నుండి విడుదల

బిమల్ రాయ్ ప్రొడక్షన్సువారి,

"పరివార్"

తా॥ ఉషాకిరణ్, జైరాజ్, అన్వర్ హుసేన్.

దర్శకత్వము: అసిత్ సేన్.

లిబర్టి మినర్వా

హైదరాబాద్. సికింద్రాబాద్.

రషీద్ మెహతా అండ్ కో

Cima

నేటి రాత్రి నేటి రాత్రి

గ్యాన్ ముఖర్జీవారి

"షతరంజ్"

(వయోజనులకు మాత్రమే)

తారాగణం:- అశోక్‌కుమార్, మీనాకుమారి, మిశ్రా, జగదీష్ సేఠి, యాకూబ్, విజయలక్ష్మి, రాజేంద్ర.

ప్యాలస్ కమల్

హైదరాబాద్. హైదరాబాద్.

ప్యారడైజ్ సికింద్రాబాదు.

(Cima) సికింద్రాబాదు పిక్చర్ సర్క్యూట్ విడుదల.

నేటి రాత్రి నేటి రాత్రి

సూపర్ ఫిల్మ్స్ వారి

'మిస్ ఫర్‌హాద్'

గేవాకలర్ నృత్యములు గల చిత్రము

తా॥ మధుబాల, ప్రదీప్‌కుమార్, పి. కైలాస్, అమిత.

నిర్మాత, దర్శకుడు:- అస్పిఇరాని.

సంగీతము:- ఎస్. మోహిందర్.

ఒకే పర్యాయము:

దిల్‌షాద్ హైదరాబాద్. అజంతా సికింద్రాబాద్.

ఆటల సమయములు: 6-30 9-30 గం॥

డొమినియన్ ఫిల్మ్స్ ప్రయివేట్ లిమిటెడ్ మెసర్స్ రషీద్ మెహతా & కో., సికింద్రాబాద్ వారిద్వారా విడుదల.

(Cima)

2వ మహత్తర వారము

నేషనల్ ఆర్ట్ థియేటర్స్ వారి

"జయసింహ"

(తెలుగు)

అంజలి, ఎన్.టి. రామారావు, రేలంగి, వహీదా రెహమాన్.

రాజేశ్వర్ సికింద్రాబాద్.

10 వ మహత్తర వారము

మహీ ప్రొడక్షన్స్

శ్రీగౌరీమహాత్మ్యం

(తెలుగు)

(మంగళగౌరీ వ్రతకథ)

తా॥ శ్రీరంజని, సూర్యకాంతం, రేలంగి, ఎన్. టి. రామారావు, సి. ఎస్. ఆర్. ముక్కామల.

సాగర్ & ప్యారమౌంటు

హైదరాబాదు. సికింద్రాబాదు.

మరియు రాజరాజేశ్వరి వరంగల్.

గమనిక:- సికింద్రాబాద్ ప్యారమౌంట్ టాకీసు, వరంగల్ రాజరాజేశ్వరి టాకీసులలో నేడు సా॥ 2-30 గం॥ స్త్రీలకు ప్రత్యేక మ్యాటినీ చూపబడును.

రేట్లు: 0-9-0, 0-6-0 మాత్రమే.

మరియు నేడు 12-00 గం॥ లకు జరుగు గౌరీవ్రత పూజలో స్త్రీ లందరు పాల్గొన కోరుచున్నాము.

(Trupix) విజయా రిలీజ్.

Edited Printed & Published by N. Narothem Reddy M.A. at the Golkonda Publications Ltd. Hyderabad